# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 285, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 29- డిసెంబర్ - 2024


## ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు...
# పాడె మోసిన రాహుల్ గాంధీ




ఢిల్లీలోని నిగంబోధ్ ఘాట్ లో ముగిసిన అంత్యక్రియలు

సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు

అంత్యక్రియలకు హాజరైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని

## ఆయన వల్లే పౌర అణు ఒప్పందం సాధ్యమైంది..
### మన్మోహన్‌సింగ్ మృతిపట్ల జో బైడెన్ సంతాపం




2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు

ఆయన వ్యూహాత్మక దృక్పథం లేకుంటే భారత్ - అమెరికా మధ్య అపూర్వమైన సహకారం సాధ్యమయ్యేదే కాదు

నేషనల్‌డెస్క్:మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్

# చరిత్రకెక్కిన పార్కర్ సోలార్ ప్రోబ్



సూర్యుడి 'కరోనా'ను తాకింది...

అంతా సవ్యంగా ఉందంటూ సందేశం

న్యూయార్క్: అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' స్పేస్‌క్రాఫ్ట్ చరిత్ర సృష్టించింది. నాసా ప్రయోగించిన 'పార్కర్ సోలార్ ప్రోబ్' సూర్యుడికి అత్యంత సమీపానికి చేరుకుంది. ఈ విషయాన్ని నాసా శుక్రవారం ధ్రువీకరించింది. 2018లో ప్రయోగించిన ఈ అంతరిక్ష నౌక కొద్దిరోజుల క్రితమే భగభగ మండే సూర్యుడి ఉపరితలం నుంచి 3.8 మిలియన్ మైళ్ల(6.1 మిలియన్ కిలోమీటర్లు) దూరానికి విజయవంతంగా చేరుకుంది.

## హైడ్రా వల్ల కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు



- హైడ్రాకు ఇప్పటి వరకు 5,800 ఫిర్యాదులు వచ్చాయన్న ఏవీ రంగనాథ్
- హైడ్రా ఇప్పటి వరకు 200 ఎకరాల భూమిని కాపాడిందని వెల్లడి
- సాంకేతిక పరిజ్ఞానంతో చెరువుల సరిహద్దులు, బఫర్ జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్, : హైడ్రా చర్యల వల్ల ప్రజల్లో అక్రమ నిర్మాణాలపై అవగాహన పెరిగిందని, ఇప్పుడు కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. మిగతా 2లో..

# ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక పరిణామం


- ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు
- అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు
- అధికారుల నుంచి అనుమతి పొందిన తర్వాతనే కేటీఆర్‌పైన ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ తెలిపింది




**కేబినెట్ నిర్ణయం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే చెల్లింపులు చేయాలని అధికారులపై కేటీఆర్ ఒత్తిడి చేశారని.. అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు.**

హైదరాబాద్, : ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులోని వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఏసీబీ అందజేసింది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక శాఖ రికార్డ్స్, హెచ్ఎండీఏ చెల్లింపుల వివరాలు, హెచ్ఎండీఏ చేసుకున్న ఒప్పంద పత్రాలతో పాటు ఎఫ్ఐఆర్‌ను ఈడీకి ఏసీబీ అందజేసింది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కౌంటర్‌లో కీలక అంశాలను ఏసీబీ ప్రస్తావించింది. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగించడంతో పాటు నేరపూరిత దుష్ప్రవర్తనకు కేటీఆర్ పాల్పడ్డారని కౌంటర్లో ఏసీబీ పేర్కొంది. కేబినెట్ నిర్ణయం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే చెల్లింపులు చేయాలని అధికారులపై కేటీఆర్ ఒత్తిడి చేశారని.. అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు. దీని వలన హెచ్ఎండీఏకు రూ.8 కోట్లు అదనపు భారం పడిందని... అసంబద్ధమైన కారణాలు చూపి కేసును కొట్టివేయాలని అడగడం దర్యాప్తును మిగతా 2లో..

## మెస్ చార్జీలు విడుదల చేయడంలో
# రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం



- బిల్లులు విడుదల చేయాలి... హరీష్‌రావు షాకింగ్ కామెంట్స్
- ముఖ్యమంత్రి రేవంత్ మాటలు కోటలు దాటుతున్నావి.. చేతలు గడప దాటడం లేదు
- విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను రేవంత్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్

సిద్దిపేట జిల్లా: మెస్ చార్జీలు విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 నెలల మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ మాటలు కోటలు దాటుతున్నావి.. చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలకే దిక్కు లేదు..మెస్ చార్జీలు ఇంకా ఎందుకు పెంచడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను మిగతా 2లో..

## మా పథకాలకు భయపడే బీజేపీ అడ్డుకుంటోంది



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై విచారణకు లెఫ్టినెంట్ గవర్నర్ విచారణకు ఆదేశించడంపై ఆ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. నిరాధారమైన విచారణతో తమ పార్టీ 'మహిళా సమ్మాన్ యోజన'ను బలహీనపరచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తమ తమ పార్టీ పథలకు చూసి బీజేపీ భయపడుతోందని, వాటిని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను అడ్డుపెట్టుకుందని శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. 'మహిళా యోజన పథకం' కింద మహిళలకు రూ.2,100 చొప్పున నెలవారీ ఆర్థిక సాయం, 'సంజీవని యోజన' పథకం కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్య చికిత్సను 'ఆప్' ప్రకటించింది. తాము ప్రకటించిన రెండు పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుండటం,

# మాపై పెట్టింది తప్పుడు కేసు



- నా తల్లి మీద ఒట్టేసి చెబుతున్నా.. ఏ తప్పు చేయలేదు: పేర్ని నాని
- గత ఐదు నెలలు ఏం చేశారు?
- ఎల్లో మీడియా, అధికార పార్టీ నాపై కక్ష కట్టాయి
- విచారణ కంటే సోషల్ మీడియాలో రచ్చే ఎక్కువగా నడిచింది
- అందుకే ఇంతకాలం మీడియా ముందుకు రాలేకపోయా
- వైఎస్ జగన్ కంటే నేనే వాళ్ల మొదటి టార్గెట్
- ఏదో ఒక రకంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నాలు

గుంటూరు, : రేషన్ బియ్యం మాయం కేసులో తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని మాజీ మంత్రి పేర్ని నాని ఖండించారు. ఈ విషయంలో అధికారుల దర్యాప్తు కంటే సోషల్ మీడియాలో రచ్చ ఎక్కువైందని, పోలీసుల విచారణ పూర్తి కాకముందే ఉద్దేశపూర్వకంగా తనను దొంగగా ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారాయన. శనివారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "అద్దె కోసమే గోడౌన్ కట్టుకున్నాం. మిగతా 2లో..

# 11 సీట్లు వచ్చినా అహంకారం తగ్గలేదు...

అభిమానులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం... కారణమిదే!

వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడ్డ ఎంపీడీవో జవహర్ బాబు

రిమ్స్ ఆసుపత్రిలో జవహర్ బాబును పరామర్శించిన పవన్ కల్యాణ్

ఎంపీడీవోపై జరిగిన దాడిని ప్రభుత్వంపై జరిగిన దాడిగానే చూస్తామన్న పవన్

మిమ్మల్ని ఎలా కంట్రోల్ చేయాలో ప్రభుత్వానికి తెలుసని వ్యాఖ్య

సీఐ వెళితే కానీ పరిస్థితి కంట్రోల్ కాలేదన్న పవన్

## తోలు తీసి కూర్చోబెడతాం



అమరావతి: వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. దాడి గురించి బాధితుడిని, ఆయన కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'నేనున్నా... మీరు ధైర్యంగా ఉండండి' అని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వైసీపీపై నిప్పులు చెరిగారు. అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ఎంపీడీవో అంటే మండలానికి కలెక్టర్ లాంటి అధికారి అని చెప్పారు. మిగతా 2లో..

# తెలుగు నేల పులకిస్తోంది

- రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం
- భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది
- నూతన అసెంబ్లీ క్యాలెండర్‌ను తన నివాసంలో శనివారం సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు
- ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వాములైన తెలుగు ప్రముఖులను స్మరించేలా క్యాలెండర్ రూపొందించినట్లు తెలిపారు



అమరావతి: రాజ్యంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రముఖుల చిత్రాలు, చరిత్రను తెలిపేలా వినూత్నంగా అసెంబ్లీ క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుందని.. దీంతో ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వాములైన తెలుగు ప్రముఖులను స్మరించేలా క్యాలెండర్ రూపొందించినట్లు తెలిపారు. 2025 సంవత్సరానికి రూపొందించిన నూతన అసెంబ్లీ క్యాలెండర్‌ను తన నివాసంలో శనివారం సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. గోబ్యాక్ సైమన్ అంటూ తెగువ చూపిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు రాజ్యాంగ రచనలో భాగస్వామి కావడం మిగతా 2లో..

## సంక్రాంతి ప్రయాణికులకు ఆర్టీసీ అదిరిపోయే న్యూస్..!



హైదరాబాద్ నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలకు తెలంగాణ ఆర్టీసీ బస్సులు

పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో జీరో టికెట్ కొనసాగింపు

సంక్రాంతికి 2,400 బస్సులు నడుపుతున్న ఏపీఎస్ ఆర్టీసీ

## డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు... అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు



ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసగాళ్ల బెదిరింపులు

పలువురి నుంచి కోట్ల రూపాయలు వసూలు

సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందన్న డీజీపీ

ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి

**అమరావతి,:** ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట... డిజిటల్ అరెస్ట్. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు పలువురు వ్యక్తులను బెదిరించి కోట్లు కొల్లగొడుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్,అరెస్ట్,అనేదే,లేదని,అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. మిగతా 2లో..

## ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు...
# పాడె మోసిన రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగంబోధ్ ఘాట్ లో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలను పూర్తి చేశారు. సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలను నిర్వహించారు. మన్మోహన్ సింగ్ పాడెను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోశారు. అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కడ్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్, త్రివిధ దళాల అధిపతులు హాజరయ్యారు. పలువురు విదేశీ ప్రముఖులు కూడా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వీరిలో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ వాంగ్ చుక్ కూడా ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ మొన్న రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. పదేళ్ల పాటు ప్రధానిగా దేశానికి సేవలందించిన మన్మోహన్... ఆర్బీఐ గవర్నర్ గా, పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు.

## ఆయన వల్లే పౌర అణు ఒప్పందం సాధ్యమైంది..

మొదటి పేజీ తరువాయి

నేషనల్ డెస్క్: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన 'నిజమైన రాజనీతిజ్ఞుడు', 'గొప్ప ప్రజా సేవకుడు' అంటూ కొనియాడారు. 'మన్మోహన్ సింగ్ ఓ గొప్ప రాజనీతిజ్ఞుడు. అద్భుతమైన ప్రజా సేవకుడు. ఆయన వ్యూహాత్మక దృక్పథం లేకుంటే భారత్ – అమెరికా మధ్య అపూర్వమైన సహకారం సాధ్యమయ్యేదే కాదు. చారిత్రాత్మకమైన భారతదేశం–అమెరికా పౌర అణు ఒప్పందం నుంచి ఇండో – పసిఫిక్ భాగస్వాముల కోసం క్వాడ్‌ను ప్రారంభించడం వరకూ ఆయన కృషి మరవలేనిది' అంటూ పేర్కొన్నారు. జో బైడెన్, జిల్ బైడెన్.. మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం–అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

## చరిత్రకెక్కిన పార్కర్ సోలార్ ప్రోబ్

మొదటి పేజీ తరువాయి


ఈ విషయాన్ని నాసా శుక్రవారం ధ్రువీకరించింది. 2018లో ప్రయోగించిన ఈ అంతరిక్ష నౌక కొద్దిరోజుల క్రితమే భగభగ మండే సూర్యుడి ఉపరితలం నుంచి 3.8 మిలియన్ మైళ్ల(6.1 మిలియన్ కిలోమీటర్లు) దూరానికి విజయవంతంగా చేరుకుంది. సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనా గుండా ప్రయాణించింది. ఎలాంటి ముప్పు లేకుండా సురక్షింగా ఉంది. చరిత్రలో ఇప్పటిదాకా లోకబాంధవుడికి ఇంత సమీపానికి వెళ్లి, సురక్షితంగా ఉన్న అంతరిక్ష నౌక మరొకటి లేదు. అంతా సవ్యంగా ఉన్నట్లు పార్కర్ సోలార్ ప్రోబ్ నుంచి గురువారం రాత్రి నాసాకు సందేశం అందింది. పార్కర్ రాబోయే కొన్ని రోజులపాటు అత్యధిక ఉష్ణోగ్రతలో చక్కర్లు కొట్టనుంది. దాంతో అక్కడి నుంచి సంకేతాలు ఆగిపోతాయి. సురక్షిత ప్రాంతానికి తిరిగివచ్చిన తర్వాత మళ్లీ సంకేతాలు అందుతాయి. మానవులు ఇప్పటిదాకా నిర్మించిన అంతరిక్ష నౌకల్లో ఇదే అత్యంత వేగవంతమైంది కావడం గమనార్హం. గంటకు 6.90 లక్షల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. 2,500 డిగ్రీల సెల్సియస్ ఫారెన్‌హీట్(1,370 డిగ్రీల సెల్సియస్) ఉష్ణోగ్రతను సైతం తట్టుకొనేలా పటిష్టమైన హీట్ షీల్డ్‌ను పార్కర్‌పై అమర్చారు. సూర్యుడి నుంచి అత్యధిక ఉష్ణోగ్రత జనించడానికి కారణం ఏమిటన్నది మరింత బాగా అర్థం చేసుకోవడానికి ఈ అంతరిక్ష నౌకను ప్రయోగించారు. ఇదిలా ఉండగా, పార్కర్ సోలార్ ప్రోబ్ వచ్చే ఏడాది సెప్టెంబర్ వరకూ సూర్యుడి చుట్టూ కక్ష్యలో పరిభ్రమించనుంది.

## హైడ్రా వల్ల కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, :** హైడ్రా చర్యల వల్ల ప్రజల్లో అక్రమ నిర్మాణాలపై అవగాహన పెరిగిందని, ఇప్పుడు కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఈరోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... హైడ్రాకు ఇప్పటి వరకు 5,800 ఫిర్యాదులు వచ్చాయన్నారు. మున్సిపాలిటీలలో అనధికార లేదా అక్రమ నిర్మాణాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. హైడ్రా ఇప్పటివరకు 200 ఎకరాల భూమిని కాపాడినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 చెరువులను, 12 పార్కులను కాపాడిందని తెలిపారు. చెరువులకు సంబంధించి 2000 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు చిత్రాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి పారదర్శకంగా, శాస్త్రీయంగా ముందుకు వెళుతున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో చెరువులకు సరిహద్దులు, బఫర్ జోన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైడ్రాకు డాప్లర్ రాడార్‌ను సమకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. డాప్లర్ రాడార్ ఉంచే కచ్చితమైన వివరాలను సేకరించగలుగుతామన్నారు. హైడ్రా భూముల సంరక్షణతో పాటు సమర్థవంతంగా వరద నివారణ చర్యలు చేపడుతుందన్నారు.

## మా పథకాలకు భయపడే బీజేపీ అడ్డుకుంటోంది



మొదటి పేజీ తరువాయి

'మహిళా యోజన పథకం' కింద మహిళలకు రూ. 2,100 చొప్పున నెలవారీ ఆర్థిక సాయం, 'సంజీవని యోజన' పథకం కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్య చికిత్సను 'ఆప్' ప్రకటించింది. తాము ప్రకటించిన రెండు పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుండటం, లక్షలాది మంది ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకాలను ఆప్ విజయవంతం చేసినట్లయితే బీజేపీకి అనేక నియోజకవర్గాల్లో గట్టిదెబ్బ తగులుతుందని, చాలాచోట్ల డిపాజిట్లు కూడా కోల్పోతుందని ఆ పార్టీనేతలే తనతో చెబుతున్నారని తెలిపారు. ఆప్ చేసిన రిజిస్ట్రేషన్ క్యాంపులు విజయవంతం కావడంతో బీజేపీ బెదిరింపు ఎత్తుగడలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. క్యాంపులను చెల్లాచెదురు చేసేందుకు దుండగులను, పోలీసులను ఉసిగొలుపుతోందని అన్నారు.

రాజకీయ దురుద్దేశాలతోనే..

బీజేపీ రాజకీయ కారణాలతోనే ఆప్ పథకాలపై నకిలీ విచారణకు ఆదేశించినట్టు ఆయన చెప్పారు. "ఏమి ఇన్వెస్టిగేషన్ చేస్తారు? మేము కేవలం ఎన్నికల వాగ్దానం చేశాం. మేము గెలిస్తే ఆ పథకాలను అమలు చేస్తాం. కేవలం మేము చేసింది అంతే" అని అన్నారు. బీజేపీ తమ చర్యల ద్వారా ఆ పార్టీ అధికారంలోకి వస్తే మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన, మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు సేవలు, ఉచిత విద్యుత్, నీళ్లు, మొహల్లా క్లినిక్‌లను నిలిపివేస్తారనే స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని ఆయన విమర్శించారు.

జైలుకు వెళ్లేందుకు వెనుకాడను

ఆప్ పథకాలను అడ్డుకునేందుకు కాంగ్రెస్‌ను బీజేపీ అడ్డుపెట్టుకుంటోందని, ఆప్‌ను అడ్డుకోవాలని రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని కేజ్రీవాల్ ఆరోపించారు. "ప్రజల కోసం మళ్లీ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాను. ఈ దేశం వారి పూర్వీకుల ఆస్తి కాదు. ఓట్ల కోసం బహిరంగంగా డబ్బులు పంచుతున్న వ్యక్తిని వాళు ఎందుకు ఆపడం లేదు" అని కేజ్రీవాల్ సూటిగా బీజేపీని ప్రశ్నించారు.

## సంక్రాంతి ప్రయాణికులకు ఆర్టీసీ అదిరిపోయే న్యూస్..!

మొదటి పేజీ తరువాయి

**అమరావతి,:** ఈసారి సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఏపీకి రావాలనుకునే వారి రద్దీని తట్టుకునేందుకు వీలుగా ఎప్పటిలాగే స్పెషల్ బస్సుల్ని నడపాలని నిర్ణయించింది. ఈసారి సంక్రాంతి సీజన్ లో ఏకంగా 2400 ప్రత్యేక బస్సుల్ని నడపనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. అలాగే వీటిలో ప్రత్యేక ఛార్జీలపైనా స్పష్టత ఇచ్చేశారు. హైదరాబాద్ నుంచి ఏపీకి సంక్రాంతి సీజన్ లో ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు వీలుగా ఈసారి 2400 ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. వీటిలో హైదరాబాద్ నుంచి విజయవాడ, తిరుపతి, వైజాగ్ తో పాటు ఏపీలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలకు ప్రత్యేక సర్వీసుల్ని కేటాయించారు. వీటి లక్ష్యం సంక్రాంతికి హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు రావాలనుకునే వారికి వెసులుబాటు ఇవ్వడమే. ఈ ప్రత్యేక బస్సులు జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ పేర్కొంది అలాగే ఈసారి ఆర్టీసీ స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీల భారం కూడా ఉండబోదని ఏపీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. గతంలో పండుగల సందర్భంగా నడిపే ప్రత్యేక బస్సుల్లో ప్రత్యేక ఛార్జీల మోత ఉండేది. కానీ కొంతకాలంగా ఆర్టీసీ ఇలా పండుగల రద్దీని అడ్డుపెట్టుకుని అదనపు ఛార్జీలు వసూలు చేసే విధానానికి చెక్ పెట్టింది. ఈసారి కూడా సంక్రాంతికి అదనపు ఛార్జీలు లేకుండానే రెగ్యులర్ బస్సుల తరహాలోనే ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు.

# ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ. 55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు. దీని వలన హెచ్ఎండీఏకు రూ. 8 కోట్లు అదనపు భారం పడిందని... అసంబద్ధమైన కారణాలు చూపి కేసును కొట్టివేయాలని అడగడం దర్యాప్తును అడ్డుకోవడమే అని వెల్లడించింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ఏసీబీ కౌంటర్‌లో పేర్కొంది. అధికారుల నుంచి అనుమతి పొందిన తర్వాతనే కేటీఆర్‌పైన ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ తెలిపింది. రాజకీయ కక్షతోనో, అధికారులపై ఒత్తిళ్లతోనూ కేసు నమోదు చేశామనడం సరైనది కాదని వెల్లడించింది. మున్సిపల్ శాఖ ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు బిజినెస్ రూల్స్‌ను ఉల్లంఘించారని తెలిపింది. ఎఫ్ఈఓకు చెల్లింపులు జరపాలని స్వయంగా కేటీఆర్ వెల్లడించినట్లు తానే చెప్పారని.. ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ఆలస్యం అయినందున కేసు కొట్టివేయాలని కోరడం సరైంది కాదని ఏసీబీ తెలిపింది. తీవ్రమైన అభియోగాలు ఉన్నప్పుడు ప్రాథమిక విచారణ లేకుండానే కేసు నమోదు చేయవచ్చన్న సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయన్న




కౌంటర్‌లో ఏసీబీ పేర్కొంది. మరోవైపు ఈకేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 7 విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. అలాగే ఈ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ఉన్న హెచ్ఎమ్ డీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి కూడా ఈడీ నోటీసులు పంపింది. వారిని జనవరి 2,3 తేదీల్లో తమ ముందుకు విచారణకు హాజరుకావాల్సింది ఈడీ నోటీసుల్లో తెలిపింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై నిన్న(శుక్రవారం) హైకోర్టులో విచారణకు రాగా.. డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని ఏసీబీ పిటిషన్ వేయగా.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# మెస్ చార్జీలు విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలకే దిక్కు లేదు..మెస్ చార్జీలు ఇంకా ఎందుకు పెంచడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను రేవంత్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలో విలువ లేదన్నారు. ముఖ్యమంత్రి మాటలు ఉత్తుత్తి మాటలని.. అమలు కావడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట నాసర్‌పురాలోని రెసిడెన్షియల్ బ్రిడ్జ్ పాఠశాలలో ఇవాళ(శనివారం) విద్యార్థులకు హరీశ్‌రావు దుప్పట్లు పంపిణీ చేశారు. పవనసుత యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఉన్న యూత్, ఎన్. జి.ఓలు ఏదో ఒక స్కూల్‌ను దత్తత తీసుకుని సేవా చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ వరకు రేవంత్ ప్రభుత్వం మెస్ ఛార్జీలు ఇవ్వాలని కోరారు. కాస్మొటిక్ చార్జీలు రూ. 200కు పెంచాలని డిమాండ్ చేశారు. పీఎం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌కు కేంద్ర



ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన..రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని అబద్ధాలే చెబుతున్నారు..1వ తేదీన జీతాలు రావడం లేదు..10వ తేదీన మాత్రమే వస్తున్నాయని అన్నారు. ఉద్యోగులను సస్పెండ్ చేయడం కాదు..ముఖ్యమంత్రినే సస్పెండ్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలపై రివ్యూ చేసుకోవాలని హరీశ్‌రావు హితవు పలికారు. అంతకుముందు.. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో వేద భవన్‌లో జరిగిన శ్రీ గోదాదేవి కళ్యాణం, శ్రీ సుదర్శన యాగంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. వికాస్ తరంగిణికి ప్రభుత్వం తరుపున ఎకరం స్థలం ఇచ్చి బిల్డింగ్ నిర్మించింది ఒక సిద్దిపేటలోనే అని తెలిపారు. నిధులు కేటాయించాలంటే రాష్ట్రంలో అధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో లేకపోవడంతో కొంత ఇబ్బంది అవుతుందన్నారు. త్వరలోనే సిద్దిపేట కోమటి చెరువు వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రూ. 10 కోట్లతో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మిస్తామని హరీశ్‌రావు తెలిపారు.

# మాపై పెట్టింది తప్పుడు కేసు

మొదటి పేజీ తరువాయి

శనివారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "అద్దె కోసమే గోడౌన్ కట్టుకున్నాం. తప్పుడు పనులు చేయడానికి కాదు. సివిల్ సప్లై అధికారులు నా భార్య జయసుధకు చెందిన గోడౌన్‌లో స్టాక్ ఉంచారు. మా గోడౌన్‌లో బియ్యం తగ్గిందని అధికారులు చెప్పారు. టెక్నికల్‌గా మా తప్పు లేకపోయినా.. నైతికంగా బాధ్యత తీసుకుంటామని చెప్పాం. అధికారులు 3,800 బస్తాలు తగ్గాయని చెబితే.. నగదు చెల్లించాం. అయినా సరే మాపై కక్షగట్టి కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారణ పూర్తి కాలేదని పోలీసులే చెబుతున్నారు. ఏదీ తేలకముందే నేనే దొంగనంటూ కూటమి నేతలు కొద్దిరోజులుగా నాపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు" అని అన్నారాయన. అయినా కూడా ఈ వ్యవహారంలో డిపార్ట్‌మెంట్ విచారణ కంటే సోషల్ మీడియా రచ్చ ఎక్కువైంది. మాపై ఎల్లో మీడియా, ఐటీడీపీ తప్పుడు రాతలు రాస్తోంది. కూటమి అనుకూల నేతలు, విశ్లేషకులు ఈ తప్పుడు ప్రచారంలో భాగం అయ్యారు. నేను పారిపోయానంటూ ప్రచారాలు చేశారు. నేనెక్కడికి పారిపోలేదు. 15వ తేదీ నుంచి మూడు రోజులపాటు బందరులోనే ఉన్నా. కేవలం లాయర్ల సూచన మేరకే ఇంతకాలం మీడియా ముందుకు రాలేదు. నాపై ప్రతీకారం తీర్చుకోవాలని నా ఇంట్లో ఆడవాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. గోడౌన్



మేనేజర్‌ను అరెస్ట్ చేసి.. ఆయన ద్వారా నా పేరు చేర్చడానికి ప్లాన్ చేశారు. గోడౌన్‌ను పగలగొట్టి సరుకును తీసుకెళ్లారు. ఓ సీఐ ఈ స్వామికార్యాన్ని దగ్గరుండి జరిపించారు. ఇలా ఏదో ఒక రకంగా నన్ను, నా భార్యను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. కొన్ని యూట్యూబ్ చానెల్స్‌లో నా భార్య గురించి దారుణమైన కామెంట్స్ పెట్టారు. ఇప్పటికే చాలామంది స్టేషన్‌కు తీసుకెళ్లి కొడుతున్నారు. రాజకీయ కక్ష ఉంటే నాపై తీర్చుకోండి. నా ఇంట్లో ఆడవాళ్లతో ఏం పని?".. .. సామాన్య ప్రజలు ఆలోచించాలి. నేను మూడుసార్లు ఎమ్మెల్యేగా చేశా. ప్రభుత్వం రూల్స్ ఏంటో నాకు తెలుసు. నేను మంత్రిగా చేసినప్పుడు.. ఇదే డీజీపీ నా శాఖలో పని చేశారు. ఆయనకు నేనేంటో తెలుసు. నా తల్లి మీద ఒట్టేసి చెబుతున్నా.. ఎలాంటి తప్పు చేయలేదు. నేను, నా భార్య ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. తప్పుడు మార్గంలో సంపాదించాలనే ఆలోచన ఏనాడూ నాకు లేదు. కేవలం నన్ను, నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తప్పు చేసి ఉంటే ఈ ఐదు నెలలు ఏం చేశారు?. నా మీద అధికార పార్టీ, ఎల్లో మీడియా కక్ష కట్టాయి. వైఎస్ జగన్ కంటే నేనే వాళ్ల మొదటి టార్గెట్. అందుకే నన్ను తప్పుడు కేసులో ఇరికించాలని చూస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేయాలనుకుంటున్నారు. త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయి. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు వెళ్తే రకరకాల కుట్రలు చేశారు. పీపీలను మారుస్తూ అడ్డంకులు సృష్టించారు. జనవరి 2వ తేదీలోగా నన్ను, నా కుమారుడిని అరెస్ట్ చేయాలని చూస్తున్నారని తెలిసింది. ఇంకోవైపు.. నా దగ్గర రూ.5 వేల కోట్లు ఉన్నాయని టీడీపీ పత్రికల్లో అసత్య ప్రచారం చేస్తున్నారు. నా దగ్గరే అంత డబ్బు ఉంటే సీజ్ చేస్కోండి. 3 శాతం లంచాలు తీసుకునేవాళ్లు కూడా నాపై ఆరోపణలు చేస్తున్నారు. మంత్రిగా ఉంటూ తన శాఖలోని ఉద్యోగుల బదిలీలకు లంచాలు తీసుకున్నవాళు కూడా నాపై ఆరోపణలు చేస్తున్నారు. ఈ నెల 30న బెయిల్ తీర్పు ఉన్నందున అన్ని విషయాల గురించి మాట్లాడలేకపోతున్నా" అని పేర్ని నాని అన్నారు.

# 11 సీట్లు వచ్చినా అహంకారం తగ్గలేదు...

మొదటి పేజీ తరువాయి

అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ఎంపీడీవో అంటే మండలానికి కలెక్టర్ లాంటి అధికారి అని చెప్పారు. జవహర్ బాబును దారుణంగా కొట్టారని... ఆయనపై దాడి చేసిన సుదర్శన్ రెడ్డి గతంలో కూడా పలువురు అధికారులపై దాడి చేశాడని తెలిపారు. ఇంకా వైసీపీ రాజ్యం నడుస్తోందని అనుకుంటున్నారని... 11 సీట్లు వచ్చినా వీళ్లకు ఇంకా అహంకారం తగ్గలేదని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై జరిగిన దాడిని ప్రభుత్వంపై జరిగిన దాడిగానే చూస్తామని చెప్పారు. సీఐ వెళితే గానీ పరిస్థితి కంట్రోల్ కాలేదని చెప్పారు. అహంకారంతో దాడి చేస్తే తోలు తీసి కూర్చోబెడతామని హెచ్చరించారు. మిమ్మల్ని ఎలా కంట్రోల్ చేయాలో కూటమి ప్రభుత్వానికి తెలుసని... చేసి చూపిస్తామని హెచ్చరించారు. జవహర్ బాబును చంపుతామని బెదిరించారని... ఇలాంటి నాయకులు ఎన్నికల్లో పాల్గొనాలి అంటే భయపడే పరిస్థితి



రావాలని పవన్ అన్నారు. మండల స్థాయి అధికారిని కులం పేరుతో దూషించడం పరిపాటి అయిందని మండిపడ్డారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పులివెందుల ప్రాంతంలో ఒక రైతు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని... దీనిపై విచారణ జరుగుతోందని తెలిపారు.

అభిమానులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం... కారణమిదే!

కడప పర్యటనలో ఎంపీడీఓ జవహర్‌బాబును పరామర్శించి మీడియాతో మాట్లాడుతుండగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. ఆయన సీరియస్‌గా మాట్లాడుతున్న సమయంలో అక్కడే ఉన్న కొందరు అభిమానులు "ఓజీ... ఓజీ..." అంటూ నినాదాలు చేశారు. దాంతో పవన్ "ఏంటయ్యా మీరు... ఎప్పుడు ఏ స్లోగన్ ఇవ్వాలో మీకు తెలియదు... పక్కకు రండి" అని అసహనం వ్యక్తం చేశారు. కాగా, యువ దర్శకుడు సుజీత్ డైరెక్షన్‌లో పవన్ నటిస్తున్న 'ఓజీ' సినిమా వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది. ఇక డిప్యూటీ సీఎం గత కొన్ని రోజులుగా గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆయన శుక్రవారం నాడు వైసీపీ నేతల దాడిలో గాయపడి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీఓ జవహర్‌బాబును ఇవాళ పరామర్శించారు.

## తెలుగు నేల పులకిస్తోంది



మొదటి పేజీ తరువాయి


గోబ్యాక్ సైమన్ అంటూ తెగువ చూపిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు రాజ్యాంగ రచనలో భాగస్వామి కావడం గర్వకారణమని అన్నారు. రాజ్యాంగంలోని స్థానిక సంస్థలు, గవర్నర్ విచక్షణ అధికారాలు వంటి అంశాల రూపకల్పనలో సహాయ సహకారాలు టంగుటూరి ప్రకాశం పంతులు అందించారని చెప్పారు. బోగరాజు పట్టాభి సీతారామయ్య రాజ్యాంగ సభా సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా సేవలు అందించారని అన్నారు. దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ జాతీయ భాష, న్యాయవ్యవస్థ, స్వాతంత్ర్యం, మానవ అక్రమ రవాణాపై చేసిన కీలక సూచనలకు రాజ్యాంగ సభ ఆమోదం తెలిపిందని చెప్పారు. జాతీయ భాష గురించి మోటూరి సత్యనారాయణ, అధికార వికేంద్రీకరణ, అత్యవసర అధికారాలు రెండు సభలు ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుపై ఎన్జీ రంగా సూచనలు చేశారన్నారు. వీరితో పాటు వీసీ కేశవరావు, అల్లాడి కృష్ణస్వామి, మొసలికంటి తిరుమలరావు, కళా వెంకట్రావులు తమ వంతు సేవలు అందించారని గుర్తుచేశారు. ఇలాంటి వారి చిత్రపటాలతో అసెంబ్లీ క్యాలెండర్‌ను రూపొందించి ఆవిష్కరించడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు తో పాటు అసెంబ్లీ సెక్రటెరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ హాజరయ్యారు.

తెలుగు నేల పులకిస్తోంది: సీఎం చంద్రబాబు

ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణపై సీఎం చంద్రబాబు ట్విట్టర్ (ఎక్స్)లో ట్వీట్ చేశారు. విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణమని చెప్పారు. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టారని అన్నారు. ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందని చెప్పారు. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయమన్నారు. ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగుభాషాభిమానులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహా సభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ నిర్వాహకులకు సీఎం చంద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు... అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు

మొదటి పేజీ తరువాయి



ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని, అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్ కు సంబంధించి 916 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ. 1,229 కోట్లు తస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని చెప్పారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని అన్నారు. గంజాయి కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని గిరిజనులకు చెబుతున్నామని డీజీపీ వెల్లడించారు. ఇక, దేశంలో తొలిసారిగా ఏపీలోనే 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసులు 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ప్రారంభించారని వివరించారు. నేరాల నమోదు నుంచి కేసు విచారణ వరకు 'స్మార్ట్ పోలీస్ ఏఐ' సాంకేతికత సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. విజయవాడలో ట్రాఫిక్, ప్రజా రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత ఓ అస్త్రంలా ఉపయోగపడుతుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ చొరబడడం పట్ల విచారణ జరుపుతున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. భూ కబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పీడీ యాక్ట్ కేసులు పెడతామని స్పష్టం చేశారు.

### ఇదేమి మంత్రమోకానీ

## చిటికేస్తే మట్టి రోడ్లు సిమెంట్ రోడ్లుగా మారుతున్నవి...?

### అది మంత్రం కాదు ఉగ్రన్న అభివృద్ధి తంత్రం





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని నిశితంగా పరిశీలిస్తే మనకు గుర్తొచ్చే అంశం భరత్ అను నేను సినిమాలో మహేష్ బాబు క్యారెక్టర్. ఆ మూవీలో మహేష్ బాబు చిటికేసి ఈ అభివృద్ధి చేయొచ్చు, చిటికేసి ఆ అభివృద్ధి చేయొచ్చు అనే డైలాగులు గుర్తుకొస్తున్నది. కారణం ఏమిటంటే కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఉగ్ర అన్న చిటికేస్తే చాలు మట్టి రోడ్లు ఇట్టే సిమెంట్ రోడ్లుగా మారుతున్నది. సుమారు 5 కోట్ల రూపాయల అ నిధులతో పట్టణంలో ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్ల నిర్మాణమే జరుగుతున్నది. ఈ క్రమంలో శనివారం తూర్పు బజారులో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి టెంకాయలు కొట్టి ప్రారంభించిన టిడిపి బిజెపి జనసేన నాయకులు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, ఆకుపాటి వెంకటేష్, నీరు కట్టు నాయబ్ రసూల్, కొండిశెట్టి రమణయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, ఈర్ల సత్యం, ఉప్పలపాటి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ చార్జీలు పెంచినందుకే ప్రజలు వైయస్ జగన్ పవర్ ను పీకేశారు! - మంత్రి డోల ధ్వజం



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- పవర్ (విద్యుత్) చార్జీలు విపరీతంగా పెంచినందుకే ప్రజలు జగన్ పవర్ ను పీకేసారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. జరుగుమల్లి మండలం నందనవనం గ్రామంలో శనివారం



జరిగిన రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిదులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ శ్రీమతి ఏ తమిమ్ అన్సరియాతో పాటు ఆయన పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా భూకబ్జాలకు పాల్పడ్డారని రాత్రికి రాత్రి వెంచర్లు వేసి పేదల భూమిని కబ్జాలకు గురి చేశారన్నారు. విద్యుత్ చార్జీలపై వైసిపి తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు. తమ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఇది ఓర్వలేని వైసిపి విద్యుత్ చార్జీల పేరుతో తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇకనైనా కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మటం మానుకోవాలని హితవు పలికారు. ఇదిలా ఉండగా సదస్సునుద్దేశించి మంత్రి స్వామి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. ఈనెల 31వ తేదీన లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నట్లు ఆయన ప్రకటించటం జరిగింది.

## ఘనంగా జరిగిన తెలుగు బాప్టిస్ట్ చర్చి 16వ వార్షికోత్సవ వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని గుమ్మలంపాడు లో తెలుగు బాప్టిస్ట్ చర్చి యొక్క 16వ వార్షికోత్సవ వేడుకలు సంఘ కాపరి రెవరెండ్ ఆర్ జోసఫ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకి శ్రీనివాసులు స్థానికలతో పలు విషయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసస్ పై నమ్మకముంచి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## వగ్గంపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వగ్గం పల్లి గ్రామంలో పామూరు తాసిల్దార్ బి.వి.రమణారావు అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, వ్యవసాయ అధికారి కే రాధ, ఈవో గిరిరాజు నరసింహ బాబు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో భూతగాదాలు, రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో సులభంగా పరిష్కారాలు దొరుకుతాయని ఆయన అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బాబుగారు... మాకొద్దు ఎరిక్షన్ బాబు...

### ఇన్చార్జి పై అధిష్టానానికి ఫిర్యాదు చేయడానికి తరలి వెళ్లిన తమ్ముళ్లు



త్రిపురాంతకం, మండల రిపోర్టర్ - గుత్తా చిన్న మూర్తయ్య (శుభోదయం న్యూస్):త్రిపురాంతకం మండలం నుంచి రాజధానికి తరలి వెళ్లిన 50 వాహనాలతో టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో పార్టీ స్థాపించిన దగ్గర నుంచి పార్టీకి వెన్నుదన్నుగా కష్టపడ్డ టిడిపి నాయకులు కార్యకర్తలు కు పార్టీకి జరిగే నష్టం గురించి తెలియజేయటానికి తరలి వెళ్లిన ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ సేవకులు. అసలు పార్టీ గెలిచిన తరువాత నికార్సైన కార్యకర్తలను పిలిసి మీకు ఏమి కావాలి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అడిగిన సందర్భము లేదు ఎన్నో మరెన్నో కష్టనష్టాలను అనుభవించి పార్టీ తరపున ప్రచారం చేసి పార్టీకి మేమున్నాము అనే భరోసా ఇచ్చిన కార్యకర్తలు కు నాయకులు కు ఈరోజు. వైఎస్ఆర్ గవర్నమెంట్ లో ప్రతిపక్షంగా ఉండి పోరాడిన తెలుగుదేశం పార్టీ నాయకులు కు కార్యకర్తలు కు.అధికారం వచ్చిన తర్వాత కూడా ప్రతిపక్షంలో ఉన్నట్టే ఉన్నది. ఆది నాయకత్వానికి కరెన్సీ తప్పక, నికార్సైన తెలుగుదేశంపార్టీ నాయకులకు కార్యకర్తలు కు గుర్తింపు లేదు. తెలుగుదేశం ఆది నాయకత్వం కాడికి పోయి భజనలు చేస

# జోరు వర్షం... చిమ్మ చీకటి.. నీటి ప్రవాహం ఎంతో తెలియదు....?

### టార్గెట్ మాత్రం ఒకటే....బాధితులను కాపాడాలి....?

### అర్ధరాత్రి ఎస్ఐ కిషోర్ బాబు ధైర్యానికి, తెగింపుకు పామూరు మండల ప్రజల అభినందనలు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): అర్ధరాత్రి సమయం ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు ఫోన్ రింగ్ అయింది. అర్ధరాత్రి వేళ ఫోన్ రింగ్ అవుతుంది ఏమి అని ఫోన్ తీసుకొని కాల్ లిఫ్ట్ చేసిన కిషోర్ బాబు కు అటువైపు నుంచి బాధితుల హాహాకారాలు చేస్తూ సార్ మా వాహనం వాగులో ఇరుక్కుపోయింది.. జోరున వర్షం కురుస్తుంది. చిమ్మ చీకటిలో ఉన్నాము. మా పరిస్థితి వర్ణనాతీతం. మమ్మల్ని కాపాడడం మీకే సాధ్యం అనే మాటలు వినిపించాయి. ఇంచుమించు అప్పటిదాకా నైట్ రౌండ్స్ తిరిగి అప్పుడే కునుకు తీసిన కిషోర్ బాబు ఏమాత్రం ఒక్క సెకండ్ ఆలస్యం చేయకుండా తన సిబ్బందికి



సమాచారం అందించి వాయు వేగంతో ఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లారు. తన సిబ్బంది సహాయంతో టెంపోలోని ప్రయాణికులని ఎంతో క్లిష్ట పరిస్థితుల్లో జాగ్రత్తగా బయటకు తీసుకువచ్చారు. తాళ్లు,జెసిబి తెప్పించి వాటి సహాయంతో టెంపో వాహనాన్ని సురక్షితంగా బయటకు తీశారు. టెంపో వాహనం డీజిల్ ట్యాంక్ డ్యామేజ్ అయినందున మరొక వాహనాన్ని ఏర్పాటు చేసి వారిని వారి స్వస్థలానికి పంపే ఏర్పాట్లు చేశారు. పూర్తి వివరాల్లోకెళితే వైయస్సార్ జిల్లా కడప నుంచి భద్రాచలానికి 9 మందితో వెళ్తున్న టెంపో వాహనం బొట్ల గూడూరు వద్ద 167 బి జాతీయ రహదారి బ్రిడ్జి వద్ద డైవర్షన్ వాగులో ఇరుక్కు పోయింది.

#### మా కుటుంబ సభ్యులను చూస్తాము అని అనుకోలేదు

జోరు వర్షంలో వాహనం ఆగిపోవడం, ఇరుక్కుపోవడంతో అసలు ఏమి జరగబోతుందో మాకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని ప్రయాణికులు అన్నారు. ఇక మేము బయటపడడం దుర్లభం అనుకుంటున్న క్రమంలో పామూరు పోలీసులకు సమాచారం ఇవ్వడం వారు వేగంగా స్పందించడం చూస్తుంటే భగవంతుడే కిషోర్ బాబును పంపించాడు అని వారన్నారు. ఆ చీకటి సమయంలో ఇదే చివరి రోజు ఇక మా కుటుంబ సభ్యులను చూడలేము అనుకున్నట్లు వారు తెలిపారు. అర్ధరాత్రి ఆపద్బాంధవుడిలా వచ్చి మా ప్రాణాలను కాపాడి మా కు పునర్జన్మనిచ్చిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు కు వారి సిబ్బందికి పాదాభివందనం చేస్తున్నట్లు వారన్నారు.

#### శభాష్ కిషోర్ బాబు అంటున్న పామూరు మండల ప్రజలు

కాకి డ్రెస్ అన్యాయాలను అక్రమాలను కాపాడడమే కాదు, విధి నిర్వహణలో ఎదుటివారి ప్రాణాలు కాపాడడంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, నీటి ప్రవాహం ఎంతో తెలియని అర్ధరాత్రి సమయంలో కిషోర్ బాబు చేసిన తెగువ, ధైర్యం అభినందనీయమని పామూరు మండల ప్రజలు ముక్తకంఠంతో పామూరు పోలీసులను అభినందిస్తున్నారు.

## మంచి,చెడు స్పర్శల పై విద్యార్థులకు అవగాహన




కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదురావు (శుభోదయం న్యూస్): మంచి,చెడు స్పర్శలపై పిల్లలు అవగాహన కలిగి ఉండాలని,మంచి స్పర్శ సురక్షితంగా అనిపించి ప్రియమైన అనుభూతిని కలిగిస్తుందని ఐ.సి.డి ఎస్ బ్లాక్ కోఆర్డినేటర్ గధం శ్యామ్యూల్ గెర్షోమ్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు అన్నారు.శనివారం వెలిగండ్ల మండలం హుస్సేన్ పురం ప్రాథమిక పాఠశాలలో బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్,జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు మంచి స్పర్శ,చెడు స్పర్శలపై,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 పై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల కిడ్నాప్‌లు,లైంగిక వేధింపులు అనేకం చూస్తున్నామని,వాటి నుంచి ఎవరికివారు కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. కొందరు తల్లిదండ్రులు పిల్లలకు సున్నితమైన విషయాలను నేర్పేందుకు ఇబ్బంది పడుతున్నారని, అటువంటి వారిలో మార్పు రావాల్సి ఉందని చెప్పారు.పిల్లలకు ఇలాంటి విషయాల్లో అవగాహన లేకపోవడంతో దారుణాలు జరుగుతున్నాయన్నారుఇలాంటి విషయాలపై పిల్లలతో చర్చించినప్పుడే వారిలో చైతన్యం వస్తుందని చెప్పారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగన్నాధం నాగేశ్వరావు,కరాటే మాస్టర్ రాజేష్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ కులగణన జాబితాలను పరిశీలించిన ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ రావినూతల కోటయ్య



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి మండలంలోని అన్ని సచివాలయాలలో ఎస్సీ కుల గణన జాబితా లను ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి రావినూతలకోటయ్య మాదిగ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండలం అధ్యక్షులు ఇంటూరి కిరణ్ మాదిగ, మాసిపోగు బాబు మాదిగ,తిరుపాలు మాదిగ, జీవయ్య మాదిగ, పాల్గొన్నారు.

## స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో...

### స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం : ఎంపిటిసి బొల్లా నరసింహారావు





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ సహకారంతో లక్ష్మీ నరసాపురం హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు అన్నారు. శనివారం ప్రధానోపాధ్యాయులు షేక్. ఈషాక్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బొల్లా. నరసింహ రావు మాట్లాడుతూ నాయబ్ రసూల్ స్వయంకృషి సేవా సంస్థను స్థాపించి విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాభివృద్ధికి సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వారు ఉత్తమ పౌరులుగా తయారై దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ పి మస్తాన్ రావు స్టడీ మెటీరియల్ కు ఆర్థిక సహాయం అందజేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాచూరి ఏలియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కంటి వైద్య శిబిరాలను వినియోగించుకోండి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, రిపోర్టర్ జి ప్రసాదరావు (శుభోదయం న్యూస్): కంటి చూపు కోల్పోయిన వారికి అండగా ఉండేందుకు గాను శాసనసబ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్తానిక అమరావతి



గ్రౌండ్స్ లో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. 100 మంది వృద్దులు పాల్గొనగా శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుతూజ పాటిల్ కంటి వైద్య పరీక్షలు చేశారు. గత నెల నవంబర్ 21 న కంటి వైద్య శిబిరం జరుగగా కంటి ఆపరేషన్లు చేయించుకున్నవారికీ శంకర కంటి ఆసుపత్రి పారా మెడికల్ సిబ్బంది బి.పి, షుగర్, కంటి పరీక్షలు చేశారు. కంటి పరీక్షలుకు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేశారు. కాగా 40 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కాగా వీరిని 29.12.24(ఆదివారం) అమరావతి గ్రౌండ్స్ నుంచి ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి తరలి వెళ్లనున్నారు. కంటి ఆపరేషన్ల అనంతరం వీరందరు 31వ తేదీ తిరిగి కనిగిరి రానున్నారు. ఈ వైద్య శిబిరంలో శంకర కంటి ఆసుపత్రి స్టాఫ్ సైదులు, పారా మెడికల్ స్టాఫ్, తెలుగు మహిళలు పార్వతి, దొరసాని, తులసి, వెంకట లక్ష్మి, రెహ్మాన్, నాగమణి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : ఈనెల 31న పింఛన్ల పంపిణీకి రంగం సిద్ధమైంది. జనవరి 1 నూతన సంవత్సరం కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఒకరోజు ముందుగానే పింఛన్ అందించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక పింఛన్లు (ఎన్టీఆర్ భరోసా పింఛన్లు) ఈనెల 31న పంపిణీకి సంబంధించి అందుకు తగువిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామ, వార్డు సచివాలయాలకు ప్రభుత్వం ఆదేశాలు పంపింది. ఈ నేపథ్యంలో మండలంలోని 6801 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల 86,లక్షల 83 వేల రూపాయలు పింఛన్ పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్టు ఎంపీడీవో సరోజినీ దేవి తెలిపారు.

## బీసీలకు కొండంత అండగా ఏపీ బీసీ సమన్వయ కమిటీ



చీరాల, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో గత 20 సంవత్సరాల నుంచి న్యాయపోరాటం చేస్తున్న నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబం మేడిశెట్టి అప్పారావు,మేడిశెట్టి సూరిబాబు చెందిన స్థలాన్ని కోర్టులో ఉండగా పెద్దల సమక్షంలో కట్టిన ప్రహరీ గోడను కూల్చివేసి కబ్జా చేయాలని చూస్తున్న గ్రంథం సుభాష్ చంద్రబోస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చీరాల టూ-టౌన్ సి.ఐ ని కలిసిన రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ అధికార ప్రతినిధి ధరణికోట లక్ష్మీనారాయణ నాయి బ్రాహ్మణ పెద్దలు కామాక్షి కేర్ హాస్పిటల్ ఎం.డి తాటివలస దేవరాజు,చేతివృత్తిదారుల సమైక్య బాపట్ల జిల్లా అధ్యక్షులు ఏం.కొండయ్య (సి.పి.ఎం పార్టీ)బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా కన్వీనర్ మాచవరపు శ్రీనివాసరావు,బాపట్ల జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో-కన్వీనర్ మేడిశెట్టి సత్యం,చీరాల నియోజకవర్గం బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ మార్క్,చీరాల పేరాల పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు వల్లూరి వెంకటస్వామి,కోరువాడ సత్యనారాయణ,నూకరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూ సమస్యలు పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సు : తహిసిల్దార్ ఎం శ్రీనివాసులు




డక్కిలి, మండలం రిపోర్టర్ – వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో ప్రజలు రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించే వేదికలుగా ఉన్నాయని డక్కిలి మండల తహసిల్దార్ మోపూరు శ్రీనివాసులు మాట్లాడారు శనివారం రెవెన్యూ సదస్సులు డక్కిలి సచివాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ సమస్యలపై 26 అర్జీలను అధికారులకు సమర్పించారు ప్రజలు సమర్పించే అర్జీలను గ్రీవెన్స్ వెబ్సైట్లో పొందుపరచి శాఖల వారీగా వాటిని పరిశీలించి తొందరగా పరిష్కారిస్తామన్నారు తహసీల్దార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మోపూరు శ్రీనివాసులు ఏ ఎస్ ఓ వెంకయ్య ఎమ్మార్ఐప్రియాంక డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్నారాణి కంప్యూటర్ ఆపరేటర్ భాస్కర్ సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రారెడ్డి స్కూల్ కమ్యూనిటీ చైర్మన్ ప్రెసిడెంట్ గ్రామప్రజలు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు

# కార్యకర్తను పరామర్శించిన నేదురుమల్లి





డక్కిలి, మండలం రిపోర్టర్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): అక్రమంగా కేసులు బనాయించి రిమాండ్ కు పంపిన వెంకటగిరి పట్టణం వైయస్సార్సీపి కార్యకర్త తంగ పేచిరాజును నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంకు వెళ్లి కలిసి పరామర్శించారు. తనకు పార్టీ అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తుందని ధైర్యం తెలిపిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆయనతో డక్కిలి మండలం జేసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులు రెడ్డి జయంపు కార్తీక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మతిస్థిమితంలేని వ్యక్తి అదృశ్యం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొ మ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్):కుకలోల లలిత నుండి పోలీసులకు ఫిర్యాదు అందింది, ఆమె రెండవ కుమారుడు శ్రీ కుకలోల కుమార స్వామి,తండ్రి పేరు బికాషపతి, వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: లేబర్. ఆమె కుమారుడు రెండు సంవత్సరాల నుండి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడు, 07.12.2024 న సుమారు 12:30 గంటలకు తప్పిపోయిన వ్యక్తి కేసరి హనుమాన్ ఆలయానికి వెళ్లి తిరిగి ఆమె ఇంటికి రాలేదు. వెంటనే ఆమె అతని కొడుకు కోసం సాధ్యమైన అన్ని ప్రదేశాలలో వెతికినా ఫలించలేదు. అందుకే తన కొడుకును గుర్తించి చట్ట ప్రకారం అప్పగించాలని ఆమె కోరింది.

# శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యంపై చర్య తీసుకోండి 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి,(శుభోదయం న్యూస్):20 వ డివిజన్లో చెత్త సేకరణకు రావలసిన ట్రాక్టర్ సరిగ్గా రావడం లేదు. వచ్చిన ట్రాక్టర్ సెల్ఫ్ లేకపోవడం ట్రాక్టర్ పై లేబర్ లేకపోవడం జరుగుతున్నది. గత ఎన్నో సంవత్సరాలుగా 4 డివిజన్లకు ఒకే ట్రాక్టర్ నడవడం వల్ల ఇబ్బంది ఎదురవుతుంది. మరో ట్రాక్టర్ కావాలని గత రెండు సంవత్సరాలుగా ప్రతిసారి సమావేశంలో కోరడమైనది కమిషనర్లు మాట ఇవ్వడం జరుగుతుంది. కానీ మరో ట్రాక్టర్ను పంపించడం లేదు. ఆగస్టులో ఈ ట్రాక్టర్ విషయమే నేను నిరసన కూడా చేపట్టడం జరిగింది. అప్పుడు మరో ట్రాక్టర్ ఇస్తామని చెప్పి ఆ ట్రాక్టర్ కేవలం రెండు నెలలకు మాత్రమే నడిపించి తొలగించడమైనది. ఇప్పుడు నడిచే ట్రాక్టర్ సరిగ్గా రావడం లేదు. పైగా మరో ట్రాక్టర్ నడిపించడం లేదు. సానిటేషన్ అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఈ విషయమై వెంటనే కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకొని సానిటేషన్ అధికారులపై చర్య తీసుకుంటూ ఒకటి రెండు రోజుల్లో వెంటనే లేబర్ లతో కూడుకొని ఉన్న మరో ట్రాక్టర్ను ఏర్పాటు చేయాలని కోరడమైనది లేని పక్షంలో తప్పని పరిస్థితుల్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.సంపూ నిర్మాణం జాప్యం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చర్య తీసుకోండి 20వ డివిజన్లో ప్రజల అందరి కొరకు మంచినీటి సమస్య తీర్చాలని సంపూ నిర్మాణం చేపట్టడం జరిగింది. కానీ కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిర్మాణం ను జాప్యం చేస్తున్నాడు. వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని ఎన్నిసార్లు కోరిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. ఇక ఆందోళన చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. కావున కమిషనర్ గారు ప్రత్యేక చొర తీసుకొని వెంటనే కాంట్రాక్టర్ పై చర్య తీసుకుంటూ సంపూ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేపించాలని కమిషనర్ గారిని ప్రత్యేకంగా కోరడం జరుగుతున్నది. పై రెండు సమస్యలపై వెంటనే పరిష్కారం చూపలేక పోతే ప్రజల సౌకర్యం కోసం సంక్షేమం కోసం ప్రజాస్వామ్యయుతంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్ల కండవలతో నిరసనలు చేస్తామని సవినయంగా తెలియజేస్తున్నాం.

# రిపబ్లిక్ డే పరేడ్ 2025కు ఎన్సీసీ క్యాడేట్ ఎంపిక

## గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి మహమ్మద్ మక్బుల్ హుస్సేన్ ఎంపిక



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): ప్రతిష్టాత్మక రిపబ్లిక్ డే పరేడ్ 2025 కు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక అయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని న్యూ ఢిల్లీ లో జరిగే ఈ పరేడ్ కు కళాశాల విద్యార్థి మహమ్మద్ మక్బూల్ హుస్సేన్ ఎంపిక అయ్యారు. దాదాపు 8 క్యాంపులలో వివిధ దశల్లో వడపోతల తర్వాత మక్బూల్ హుస్సేన్ ఎంపిక జరిగింది. కళాశాల విద్యార్థి ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, అధికారి లెఫ్టినెంట్ బి తిరుపతి , అధ్యాపకులు సుబ్బారావు, సవిత, శారద, కిరణ్మయి, ఆంజనేయులు, శ్రీదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు - ఉత్సాహం మరియు సంకల్పంతో ఈ నూతన సంవత్సరం 2025ని ఆహ్వానిద్దాము



క్యాలెండర్ కొత్త సంవత్సరానికి మారుతున్నప్పుడు, గత జ్ఞాపకాలు (తీపి మరియు చేదు) గుర్తు చేసుకొంటూ మరియు కొత్త వాగ్దానాన్ని చేయడానికి, ప్రతిబింబించడానికి మరియు స్వీకరించడానికి ఇది మన దగ్గర ఉన్న అద్భుతమైన అవకాశం అనటం ఎటువంటి సందేహం లేదు. నూతన సంవత్సరం అనగా కేవలం సంఖ్యలలో మార్పు మాత్రమే కాదు, కలలను తిరిగి పుంజుకోవడానికి, అర్థవంతమైన లక్ష్యాలను నిర్దేశించడానికి మరియు వృద్ధి, అభ్యాసం మరియు పరివర్తన యొక్క ప్రయాణాన్ని ప్రారంభిచటానికి ఒక మంచి సమయం.ఈ నూతన సంవత్సరం మీలో ప్రతి ఒక్కరిలో ఉన్న అంతులేని సామర్థ్యాన్ని సూచిస్తుంది.



మీరు ఈ కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతున్నప్పుడు, అది అభిరుచి, పట్టుదల మరియు ఉద్దేశ్యంతో మార్గనిర్దేశం చేయనివ్వండి.విద్య అనేది జీవితాలను రూపొందించే మరియు అవకాశాలను సృష్టించే శక్తివంతమైన సాధనం. విద్యార్థులుగా, మీరు మీ స్వంత భవిష్యత్తుని కలిగి ఉంటారు. మీ అవగాహనను మరింతగా పెంచుకోవడానికి, మీ దృక్కోణాలను విస్తృతం చేసుకోవడానికి మరియు మీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఈ సమయాన్ని ఉపయోగించుకోండి. గుర్తుంచుకోండి, ప్రతి చిన్న ప్రయత్నం, అది ఎంత అల్పమైనదిగా అనిపించినా, మీ విజయానికి సంబంధించిన పెద్ద చిత్రణకు దోహదం చేస్తుంది.నేర్చుకునే ప్రయాణం లో చాలా సవాళ్లు ఉంటాయి, కానీ ఈ అడ్డంకులను అధిగమించడం ద్వారా మీరు బలంగా మరియు తెలివిగా పెరుగుతారు. మీ వైఫల్యాలను సోపానాలుగా స్వీకరించండి మరియు మీ విజయాలను చిన్నదైనప్పటికీ, ఎంతో గొప్ప గా అనుభూతి పొందడి, అవి గొప్ప విజయాలకు మార్గం సుగమం చేస్తాయి. ప్రయత్నించే ధైర్యం, నేర్చుకోవాలనే వినయం, పట్టుదలతో ఉండాలనే సంకల్పం విజయవంతమైన వ్యక్తి యొక్క లక్షణాలు.ఈ నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తున్నప్పుడు, దయ, సానుభూతి మరియు కృతజ్ఞత యొక్క ప్రాముఖ్యతను కూడా గుర్తు చేసుకుందాం. మనం ఇతరుల జీవితాలకు సానుకూలంగా సహకరించినప్పుడు ప్రపంచం మంచి ప్రదేశం అవుతుంది. సహాయం అందించండి, మీ జ్ఞానాన్ని పంచుకోండి మరియు మీ పరిసరాలలో సానుకూలతను వ్యాప్తి చేయండి.నూతన సంవత్సరం ఆత్మపరిశీలనకు కూడా అవకాశం కల్పిస్తుంది. గత సంవత్సరం యొక్క పాఠాలను ప్రతిబింబించండి మరియు దాని వివేకాన్ని ముందుకు తీసుకెళ్లండి. వ్యక్తిగతంగా, విద్యాపరంగా మరియు సామాజికంగా ఎదగడానికి మీరు భిన్నంగా ఏమి చేయగలరో మీరే ప్రశ్నించుకోండి. వాస్తవిక లక్ష్యాలను నిర్దేశించుకోండి మరియు వాటిని సాధించడానికి కార్యాచరణను రూపొందించండి. మీ సామర్థ్యాన్ని మీరు నమ్మండి మరియు మీ ప్రయత్నాలలో మీ తల్లిదండ్రులు మరియు గురువులు మద్దతు ఇవ్వడానికి ఉన్నాము. మీరు భవిష్యత్తు, రేపటి వాస్తుశిల్పులు మరియు ప్రపంచాన్ని తీర్చిదిద్దే నాయకులు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, సుసంపన్నమైన అనుభవాలు మరియు లెక్కలేనన్ని ఆనందం మరియు నేర్చుకునే క్షణాలతో నిండి ఉండనివ్వండి.ఉత్సాహంగా, సంకల్పంతో నూతన సంవత్సరంలోకి అడుగు పెడదాం. కలిసి, మనం 2025ని గుర్తుంచుకోవడానికి ఒక మహోన్నత సంవత్సరంగా మార్చగలము. మీ అందరికీ ఆశ, విజయం మరియు అనంతమైన అవకాశాలతో నిండిన నూతన సంవత్సర శుభాకాంక్షలు! (వ్యాసకర్త : డా. ఎస్.వి. పవన్ కుమార్, ప్రిన్సిపాల్, ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, దుగ్గిరాల, ఆంధ్ర ప్రదేశ్)

# నారాయణ విద్యా సంస్థలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు







మంచిర్యాల జిల్లా ప్రతినిధి – శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): మంచిర్యాల జిల్లా లోని నారాయణ విద్యా సంస్థలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల ఏజీఎం చైతన్య రావు, ప్రిన్సిపల్ మడిశెట్టి కవిత వర్మ, డీన్ వెంకటస్వామి, ఏవో సంజీవ్, రాజేందర్, మనోహర్, పాల్గొన్నారు. ఏటీఎం చైతన్య రావు గణితం యొక్క గొప్పతనం గురించి ప్రశంసించారు. ఈ గణిత దినోత్సవ వేడుకలో విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను ఏజీఎం తిలకించి అభినందించారు. ప్రిన్సిపల్ కవిత విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు పాల్గొనడం జరిగింది.

# పోచమ్మ గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన.....

## పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



జిన్నారం, (శుభోదయం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు విరాళం అందజేసిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరికి దైవభక్తి ఉండాలని తెలిపారు నూతన గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమకు తోచిన సాయం అందించాలని దైవ భక్తిని పెంపొందించుకోవాలని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ లింగం,బి ఆర్ ఎస్ నాయకులు మల్లేష్ శేఖర్, రాము, వెంకటేష్, భూములు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత




వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పుర్ గ్రామానికి చెందిన బండారు శ్రీరాములు గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగినది. విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ సహకారంతో 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కాసం వెంకటేశ్వర్లుకు సన్మానం



రామగుండం మండలం రిపోర్టర్ – తిరుపతి,(శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లాలో సమస్థాగతంగా పార్టీ నిర్మాణంలో భాగంగా బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి వచ్చిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కాసం వెంకటేశ్వర్లు గారిని వారిని ప్రత్యేకంగా సన్మానించిన భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కోకన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ రామగుండం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో శని త్రయోదశి పూజలు




రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : విశేషమైన అనురాధ నక్షత్ర యుక్త శని త్రయోదశి పురస్కరించుకుని మండలంలోని ప్రాచీన శైవ క్షేత్రం సత్రశాలలోని గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున ఆలయంలో నిర్వహించిన శని త్రయోదశి పూజలలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. శని త్రయోదశి రోజున శివపార్వతులతో పాటు శనీశ్వరుడుని పూజించడం శుభప్రదమని, శని దోషం తగ్గి కోరిన కోరికలు నెరవేరుతాయన్నది నమ్మకం. అలాగే జాతకంలో శని దోషాలు ఉన్నవారు శని త్రయోదశి రోజున శని గ్రహానికి పూజలు చేయడం శ్రేష్టమని, శని దోషాల నుంచి విముక్తి కలిగి ఈతి బాధలు తొలిగి శుభ ఫలితాలు చేకూరుతాయని పురాణ పండితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం భక్తులు ఆలయంలో నవగ్రహాలకు నువ్వుల నూనెతో అభిషేకాలు నిర్వహించి శని స్తోత్రం జపిస్తూ ప్రదక్షిణలు చేశారు. సాయంత్రం నందీశ్వరునికి ప్రదోషకాలంలో అభిషేకం, అలంకార అర్చనలు నిర్వహించారు. ఆలయ పూజారి చిట్యాల మల్లికార్జున రావు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో పలువురు భక్తులు శని భగవానుని ఆరాధించి, శివ కేశవులను ప్రసన్నం చేసుకున్నారు.

## కారాగారంలో ఉన్న కార్యకర్తను పరామర్శించిన నేదురుమల్లి



డక్కిలి, మండలం రిపోర్టర్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): కేసులు బనాయించి రిమాండ్ కు పంపిన వెంకటగిరి పట్టణం వైయస్సార్సీపి కార్యకర్త తంగ పేచిరాజును నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంకు వెళ్లి కలిసి పరామర్శించారు. తనకు పార్టీ అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తుందని ధైర్యం తెలిపిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆయనతో డక్కిలి మండలం జేసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులు రెడ్డి జయంపు కార్తీక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జెండా ఊపి రధయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే





కావలి (శుభోదయం న్యూస్) : కావలిపట్టణంలో ఇస్కాన్ సంస్థాపకఆచార్యులుశ్రీ భక్తవేదాంత ప్రభుపాద9వశ్రీశ్రీగౌరనితాయ్ (కృష్ణ – బలరామ్) రథయాత్రనుకావలి శాసనసభ్యులు దగుమాటివెంకట క్రిష్ణారెడ్డి శనివారంజెండాఊపి ప్రారంభించారు. రథయాత్రకావలి పట్టణంలోశోభాయమానంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగాఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. రథయాత్రలోవి విధసాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఇస్కాన్ సభ్యులు, భక్తులు ఘనస్వాగతం పలికారు. రథయాత్రలోపాల్గొన్న ఆయనరథంతోపాటు ముందు నడిచి పెద్దఎత్తునవిచ్చేసిన ప్రజలకుఅభివాదం చేసుకుంటూ రథయాత్రలోపాల్గొన్నారు.. సృష్టిలోని చరాచరజీవరాసులలో మనిషి ప్రత్యేకతను ఈ సందర్భంగావివరించారు. మానవ జన్మప్రసాదించినదేవునికి కృతజ్ఞతలుతెలుపుకోవాలని, సాటిమానవునికి సేవచేయాలని కోరారు. హరేరామ, హరేకృష్ణ శ్లోకంగురించివివరించిఅందరినీ ఆకట్టుకున్నారు.

## బోగోలు పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్



బిట్రగుంట(శుభోదయం న్యూస్) : : బోగోలుమేజర్ పంచాయతీజూనియర్ అసిస్టెంట్ ఎం. విజయలక్ష్మిని సస్పెండ్ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. గతంలోఇన్చార్జి పంచాయితీ కార్యదర్శిగా పనిచేసినసమయంలోనుడాఅనుమతులు లేని లేఅవుట్లకు అనాధికార అనుమతులు ఇవ్వడంతోపాటు పంచాయితీలో పలుఅవకతవకలకుపాల్పడినట్లు రుజువుకావడంతో జిల్లా అధికారులు ఈమేరకునిర్ణయంతీసుకున్నట్లుతెలిసింది.

## పాఠశాల అభివృద్ధి కోసం 40 వేల రూపాయలు వితరణ



యాడికి,(శుభోదయం న్యూస్ ): మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ మండలంలోని వేములపాడు గ్రామం లో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు వర్షం వచ్చినప్పుడు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గమనించి పాఠశాల అభివృద్ధి పనులలో భాగంగా చుక్కలూరు రామచంద్రా రెడ్డి సుమారు ?40,000/- ఖర్చుతో పాఠశాల ఆవరణమంతా నల్లబండలు వేయించడం జరిగింది. దీనివల్ల పాఠశాల ఆవరణలో వర్షం వచ్చినప్పుడు నీరు నిలబడకుండా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని పాఠశాల అభివృద్ధి కోసం సహాయం చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ మరియు విద్యార్థుల తల్లిదండ్రుల తరపున సి. రామచంద్రా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

## రివార్డులు అందజేసిన ప్రకాశం ఎస్పీ ఎఆర్ దామోదర్




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామంలో జరిగిన హత్య విషయంలో ప్రతిభ కనపరిచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ




గారు రివార్డులతో సత్కరించారు. గుర్రపుశాల గ్రామంలో నిందితుడు చెన్నయ్య సొంత పిన్ని ని హత్య చేసి దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేసి ఉన్నాడు. విషయం తెలుసుకున్న అది అనుమానస్పదంగా ఉందన్న ఆలోచనతో సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు ఎస్సై పి చౌడయ్య, కానిస్టేబుల్ పి భాష వలి మరియు జి అనిల్ కుమార్ విచారణ నిర్వహించి త్వరితగతిన అది రోడ్డు ప్రమాదం కాదు హత్య అని నిరూపితం చేయడంలో జిల్లా ఎస్పీ దామోదర్ వారిని అభినందించారు. మేమేంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిబ్బంది సైతం వారిని అభినందించారు.

## విప్లవ పార్టీల ఐక్యత స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తాం

### కే రాజన్న, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా కార్యదర్శి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభకు హాజరైన పెద్దపల్లి జిల్లా న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు శనివారం నాడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రెండు న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభకు పెద్దపల్లి జిల్లా నుండి పెద్ద ఎత్తున నాయకులు ప్రజా సంఘాల శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు జిల్లా కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ విప్లవ పార్టీల ఐక్యత ఎంతో



సంతోషంగా రెండు న్యూ డెమోక్రసీ పార్టీల ఐక్యత స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి ప్రజాసంఘాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసేందుకుఈఐక్యతఉపయోగపడిందన్నా విలీన సభకు పార్టీప్రజాసంఘాల నాయకులు ఐ కృష్ణ ఈ నరేష్, చిలుక శంకర్, మెరుగు చంద్రయ్య, కే జ్యోతి,ఎం దుర్గయ్య, బి బుచ్చయ్య, డి బుచ్చమ్మ, బతుకుల రాజన్న,బి పద్మ, సమ్మెట తిరుపతి, ఆర్మూర్ల తిరుపతి, మాలెం తిరుపతి, ఆర్ రాయమల్లు, ఎడ్ల రవికుమార్, పులిపాక రమేష్, వేల్పుల సాంబన్న, దోనూరి రాజమోగిలి, గుండు రాజయ్య, పొన్నగంటి నంబయ్య,కే ధర్మేందర్, కాసర్ల మల్లేష్, శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో శ్రీ ధర్మపురి లక్ష్మీనర సింహ స్వామి ఆలయంలో మండల పూజ మహొత్సవంలో భాగంగా శనివారం డింగిరి శేషాచార్యులు ఆధ్వర్యంలో హొమం, గణపతి పూజ కార్యక్రమాలు, పడిపూజ కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గురు స్వాములు వాకిటి వెంకట్ రెడ్డి,మీసాల ముత్యాలు,మరియు, జక్క వెంకట్ రెడ్డి, కందాటి నర్సిరెడ్డి, కందాటి నిఖిల్ రెడ్డి, సురేష్,మల్లేష్, రఘు, తదితరులు శబరిమలకు బయలుదేరి వెళ్ళారు.

## డాక్టర్ ఉగ్రను సన్మానించిన బీసీ నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): శనివారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్లో బీసీ సామాజిక వర్గాల నాయకులతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర వారికి పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, మోపాడు రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా, మాజీ ఫిష్ చైర్మన్ కవులూరి కాజా రహమతుల్లా,వగ్గంపల్లి నీటి సంఘం చైర్మన్ దేగ నాగరాజు, ఓబుల రాజు, అస్లీమ్, బత్తుల సత్యనారాయణ, రాహుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడదాం! ప్రజా సమస్యలకై పోరాడుదాం!

### మాజీ మంత్రి వైసీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపు



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- ప్రజల పక్షాన నిలబడదాం ప్రజా సమస్యలకే పోరాడుదామని మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిములపు సురేష్ అన్నారు. శనివారం సింగరాయకొండ వైసిపి క్యాంప్ కార్యాలయంలో టంగుటూరు మండల స్థాయి వైసిపి నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడాలని రాష్ట్ర ప్రజలు కూడా



వైసిపి ప్రభుత్వానికి 40 శాతం ఓట్లు ఇచ్చారని కనుక వైయస్సార్సిపి పార్టీకి ప్రజల పక్షాన ప్రధాన బాధ్యత ఉందని నాయకులకు కార్యకర్తలకు గుర్తు చేయడం జరిగింది. ప్రజాసేవ అంటే పవర్ లో ఉంటే రాజకీయం పవర్ లేకుంటే రాజకీయం కాదని మనం కూడా ప్రజల పక్షాన నిలబడాలని ప్రజా సమస్యలపై నిరంతరాయంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో జరుగుతున్న పోరుబాట కరెంటు చార్జీల తగ్గింపు విషయమన్నారు. కనుక అందరూ కలిసికట్టుగా ప్రజా సమస్యలను సాధించే క్రమంలో సమిష్టిగా వైసిపి కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా ముందుకు నడవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టంగుటూరు మండల స్థాయి ఎంపీపీలు జడ్పీటీసీలు మండల కన్వీనర్లు సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఈద్గా రహదారి సర్వే నెంబర్, 21 పై, సీఎంవోకు ఫిర్యాదు



సిద్ధవటం, మండల రిపోర్టర్ జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్): సిద్ధవటం రెవెన్యూ, ఈద్గా రహదారి సర్వే నెంబర్ 21లో ఈద్గా వెళ్లే రహదారిలో కట్టడాలు కట్టడంతో మైనార్టీ సోదరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని సిద్ధవటం రెవెన్యూ సర్వేనెంబర్ 21,పొలంలో ముస్లిం మైనార్టీ సోదరులు పండుగ పర్వదినాల్లో ప్రార్థనకు వెళ్లే రహదారి లేకుండా కట్టడాలు కట్టడంపై ముస్లిం మైనార్టీ సోదరుల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్కమిటీ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష మాట్లాడుతూ ఫ్లాట్ల బిజినెస్ కోసం పొలాలు చదును చేసి తమ స్వార్థం కోసం వ్యాపారాలకు ఉపయోగించుకుంటున్నారని సర్వే నెంబర్,410 నుండి సర్వేనెంబర్ 21 వరకు, బండ్లబాటగా రెవిన్యూ రికార్డులో గుర్తించడం జరిగిందని ఈద్గా మైదానం వెళ్లే రహదారి కిఅడ్డంగా కట్టడాలు తొలగించాలని రెవిన్యూ రికార్డు నందు రహదారి గుర్తించబడి ఉందని అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని,రహదారి విషయమై సీఎంఓ ఆఫీస్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన అన్నారు ఈ ఈద్గా సమీపంలో పురాతన కాలం నాటి సమాధులు కూడా ఉన్నట్లు సమాచారం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదివిస్తే అనదని చేసి అమెరికా వెళ్లిపోయిన కొడుకు

### ప్రభుత్వం ఆదుకొని అన్ని విధాల న్యాయం చేయాలి



విజయవాడ:(శుభోదయం న్యూస్ ): గరిమెళ్ళ సత్యనాగ కుమారి గాంధీనగర్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశం మాట్లాడుతూ తన భర్త మరణ అనంతరము కొడుకు వెంకట ఫణింద్ర చౌదరి భవిష్యత్తు ని దృష్టిలో ఉంచుకొని ఉన్నత చదువులు చదివిస్తే విదేశాలకు పంపిస్తే చదువు అనంతరము తనను నిరాశ్రయులని చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తనకు తెలియకుండా పెళ్లి చేసుకుని అమెరికాలో స్థిరపడి తనకు ఆదరణ లేకుండా చేసాడని రోదించింది . ఈ క్రమంలో తన ఆదరణ నిమిత్తం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా కొడుకు నుంచి జీవన నిమిత్తం తమ వైద్య ఖర్చులు తదితరల నిమిత్తం ఆరు లక్షల రూపాయలు ఆమె బ్యాంకు ఖాతాకి డిపాజిట్ చేయాలని అదేవిధంగా తన పేర మీద ఉన్న ఇంటిని తనకు తెలియకుండా విక్రయించరాదని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇప్పటివరకు తన కొడుకు తన బాగోగులు పట్టించుకోవడంలేదని తెలిపింది .ప్రభుత్వం తక్షణమే స్పందించి కొడుకు ద్వారా జీవన భృతి కల్పించడంతోపాటు తన జీవితానికి భరోసా కల్పించాలని కోరింది. ప్రభుత్వము తక్షణమే స్పందించి అన్ని విధాలా నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు..

## జిల్లా పోలీస్ శాఖకు హైటెక్ డ్రోన్లు స్పానర్లు బహుకరించిన - బెల్లం జయంత్ బాబు



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- బివిఎల్ ఎక్సపోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి స్థానిక పంచాయతీ మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో సామాజిక బాధ్యత సేవా స్ఫూర్తితో హైటెక్ డ్రోన్లు స్పానర్లు శనివారం బహుకరించడం జరిగింది. టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ నియంత్రణ విపత్తుల నిర్వహణ అసాంఘిక కార్యకలాపాలు తదితర అంశాలపై నిరంతరం నిఘా ఉంచేందుకు ఈ పరికరాలు ఉపయోగపనున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు ఒంగోలు సబ్ డివిజనల్ ఎస్ పి ఆర్ శ్రీనివాసరావు మార్కాపురం డిఎస్పి నాగరాజు సింగరాయకొండ సీఐ హజరత్తయ్య టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు మరియు టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీవోబీలో 1,267 ఖాళీలు.. ఎస్‌బీఐలో 600 పీవో పోస్టులు బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీలో వివిధ

విభాగాల్లో 1,267 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఫైనాన్స్, ఐటీ, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ తదితర విభాగాల్లో మేనేజర్, మార్కెటింగ్ ఆఫీసర్, ఏజీఎం, సీనియర్ డెవలపర్, ఏఐ ఇంజినీర్ తదితర ఖాళీలు ఉన్నాయి. హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీలో వివిధ విభాగాల్లో 1,267 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఫైనాన్స్, ఐటీ, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ తదితర విభాగాల్లో మేనేజర్, మార్కెటింగ్ ఆఫీసర్, ఏజీఎం, సీనియర్ డెవలపర్, ఏఐ ఇంజినీర్ తదితర ఖాళీలు ఉన్నాయి. జనవరి 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.ఎస్‌బీఐలో 600 పీవో పోస్టులుస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లో 600 ప్రొబేషనరీ ఆఫీసర్(పీవో) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. డిగ్రీ ఉత్తీర్ణులు లేదా ప్రస్తుతం ఫైనల్ ఇయర్ పరీక్షలు రాస్తున్నవారు అర్హులు. వయస్సు 21-30 ఏండ్ల మధ్య ఉండాలి. ప్రిలిమినరీ, మెయిన్స్, సైకోమెట్రిక్ టెస్ట్, గ్రూప్ ఎక్సర్‌సైజ్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. జనవరి 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## స్పిరిట్ ఎయిర్ లైన్స్ టూ బైజూస్ వరకూ.. దివాళా పిటిషన్ దాఖలు చేసిన కంపెనీలివే..!

టాప్ కంపెనీలు రుణ బాధలు భరించలేక దివాళా ప్రక్రియ ప్రకటిస్తున్నాయి. ఈ ఏడాది యూఎస్ బడ్జెట్ క్యారియర్ స్పిరిట్ ఎయిర్ లైన్స్ మొదలు ఎద్యు టెక్ సంస్థ బైజూ వరకూ దివాళా పిటిషన్ దాఖలు చేశాయి.

స్పిరిట్ ఎయిర్ లైన్స్ టూ బైజూస్ వరకూ..

**దివాళా పిటిషన్ దాఖలు చేసిన కంపెనీలివే..!**

కాలం కలిసి వస్తే ఎవరికైనా లాభాలు వచ్చి పడతాయి. స్కోప్ ఉన్నా, కంపెనీలు కుదేలవుతుండటం కనిపిస్తూనే ఉంటుంది. 2024లో పలు టాప్ కంపెనీలు రుణ బాధలు భరించలేక దివాళా ప్రక్రియ ప్రకటిస్తున్నాయి. ఆ జాబితాలో యూఎస్ బడ్జెట్ క్యారియర్ స్పిరిట్ ఎయిర్ లైన్స్ మొదలు ఎద్యు టెక్ సంస్థ బైజూ వరకూ పలు సంస్థలు దివాళా ప్రక్రియ ప్రారంభిస్తున్నాయి. మరి కొన్ని దివాళా ప్రక్రియకు అనుమతించాలని కోరుతున్నాయి.

**స్పిరిట్ ఎయిర్ లైన్స్ ఇలా.**

అమెరికాలోనే అతిపెద్ద విమానాల సంస్థ 'స్పిరిట్ ఎయిర్ లైన్స్' కరోనా మహమ్మారి దెబ్బతో కుదేలయింది. కరోనా తర్వాత వరుస నష్టాలు, మోయలేని రుణ భారంతో గత నవంబర్ నెలలో చాప్టర్ 11 -దివాళా ప్రక్రియకు పిటిషన్ దాఖలు చేసింది. 2020 నుంచి 2.5 బిలియన్ డాలర్లు కోల్పోయింది. ఇందులో 2025-26లో రుణ బకాయిల చెల్లింపే 100 కోట్ల డాలర్లు.

**ఇదీ బైజూ పరిస్థితి**

భారత్ లోని ఎద్యుటెక్ సంస్థ బైజూస్ గత ఫిబ్రవరిలో 120 కోట్ల డాలర్ల రుణం చెల్లించలేక దివాళా తీసింది. ఈ మేరకు గత ఫిబ్రవరిలో దివాళా పిటిషన్ దాఖలు చేసింది. మాతృసంస్థతో న్యాయ పోరాటానికి సరిపడా నిధుల్లేవని బైజూస్ సీఈఓ ధిమోథీ పోహి తెలిపారు.

**గృహోపకరణాల బ్రాండ్ టప్పర్ వేర్ ఇలా**

ప్రముఖ గృహోపకరణాలు కం స్టోరేజీ బ్రాండ్ టప్పర్ వేర్ సైతం గత సెప్టెంబర్‌లో దివాళా పిటిషన్ వేసింది. ఎర్ల్ టప్పర్ ఎయిర్ టైట్ ప్లాస్టిక్ కంటైనర్ల కోసం 1946లో ఈ కంపెనీ స్థాపించారు. ప్రారంభం నుంచి 500 మిలియన్ డాలర్ల నుంచి 100 కోట్ల డాలర్లకు పెరిగింది. కానీ అప్పులు కూడా 100 కోట్ల డాలర్ల నుంచి 10 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సూక్ష్మ,

## ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం : నలుగురికి గాయాలు




న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో నజాఫ్‌గఢ్ ప్రాంతంలోని ఓ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయని అగ్నిమాపక అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఢిల్లీలోని నజాఫ్‌గఢ్‌లోని శంషాన్ ఘాట్ రోడ్డులో నంగ్లీ సక్రవతి ఇండిస్టియల్ ఏరియాలో ఉన్న ఓ ఫ్యాక్టరీల శనివారం ఉదయం 8.17 గంటల సమయంలో మంటలు ఎగిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. 17 అగ్నిమాపక యంత్రాలతో మంటల్ని అదుపులోకి తెచ్చారు. అయితే ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన నలుగురు కార్మికుల్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని అగ్నిమాపక అధికారులు తెలిపారు.

## డ్యూరాండ్ లైన్‌పై తాలిబాన్ల దాడి



కాబూల్ : ఆఫ్ఘనిస్థాన్‌లో పాకిస్థాన్ వైమానిక దాడులకు తాలిబాన్ ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్ – ఆఫ్ఘనిస్తాన్‌లను వేరు చేసే డ్యూరాండ్ రేఖకు ఆవల అనేక కేంద్రాలపై దాడులు జరిగినట్లు ఆఫ్ఘన్ రక్షణ మంత్రిత్వ శాఖ జిల్ పేర్కొంది. అయితే డ్యూరాండ్ లైన్ విషయంలో పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య వివాదం నడుస్తోంది. డ్యూరాండ్ రేఖను తన సరిహద్దుగా ఆఫ్ఘనిస్తాన్ ఇంకా అంగీకరించలేదు. అందువల్ల పాకిస్థాన్‌లో దాడి జరిగిందని ఆఫ్ఘనిస్థాన్ నేరుగా చెప్పడం లేదు. డ్యూరాండ్ రేఖకు ఆవల ఉన్న అనేక ప్రాంతాలపై దాడులు జరిగినట్లు ఆఫ్ఘనిస్తాన్ పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై పాక్ జరిపిన వైమానిక దాడుల్లో 46 మంది చనిపోయారు. ప్రతీకారంగా, తాలిబాన్ దళాలు పాకిస్తాన్‌లోని "అనేక పాయింట్లను" లక్ష్యంగా చేసుకున్నాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. మంగళవారం నాడు పాకిస్థాన్‌తో సరిహద్దులో ఉన్న పాక్టికా ప్రావిన్స్‌లోని పర్వత ప్రాంతంలో పాకిస్థాన్ దాడి జరిగింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని ఏడు గ్రామాలను పాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుని దాడి చేసిందని, ఈ దాడిలో ముర్గ్ బజార్ గ్రామం పూర్తిగా ధ్వంసమైందని ఆఫ్ఘనిస్తాన్ తెలిపింది. ఈ వైమానిక దాడిని రక్షణ మంత్రిత్వ శాఖ పిరికిపందంగా అభివర్ణించింది. ఆఫ్ఘనిస్తాన్‌లో పాకిస్తాన్ రాయబారి మహ్మద్ సాదిక్ కాబూల్‌లో తాలిబాన్ నాయకత్వంతో సమావేశమైన కొన్ని గంటల తర్వాత ఈ దాడి జరిగింది. మహ్మద్ సాదిక్ ఆఫ్ఘనిస్తాన్ తాత్కాలిక అంతర్గత మంత్రి సిరాజుద్దీన్ హక్కానీని కూడా కలిశారు.

## టిక్‌టాక్‌పై నిషేధం ఆపండి: సుప్రీంకోర్టుకు ట్రంప్ విజ్ఞప్తి




వాషింగ్టన్:అమెరికాలో అధికారం చేతులు మారనున్న వేళ టిక్‌టాక్ యాప్ నిషేధం వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టేవరకు టిక్‌టాక్‌పై నిషేధం విధించవద్దని ఆయన తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. వచ్చే ఏడాది జనవరి 20న ట్రంప్ అధికార బాధ్యతలు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టిక్‌టాక్‌పై నిషేధం కేసులో మరింత సమయం ఇవ్వాలని ట్రంప్ న్యాయవాదులు సుప్రీం కోర్టు ను కోరారు.దీనిపై రాజకీయ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వారు కోర్టుకు తెలియజేశారు. కాగా,యాప్ వినియోగదారుల డేటా సేకరిస్తున్నారనే ఆరోపణలతో భారత్ సహా పలు దేశాలు చైనాకు చెందిన టిక్‌టాక్‌పై ఇప్పటికే నిషేధం విధించాయి. గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అమెరికాలో టిక్‌టాక్ నిషేధానికి ప్రయత్నాలు జరిగాయి. న్యాయపరమైన చిక్కుల వల్ల నిషేధం ఆచరణలోకి రాలేదు.అప్పట్లో ట్రంప్ టిక్‌టాక్ నిషేధానికి తీవ్రంగా ప్రయత్నించారు. జాతీయ భద్రతకు టిక్‌టాక్ పెద్ద ముప్పుగా పరిణమించిందని ఆరోపణలు చేశారు. ట్రంప్ తర్వాత అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్ టిక్‌టాక్‌పై నిషేధంపై బిల్లు ప్రవేశపెట్టారు.నిషేధానికి మద్దతుగా 352 మంది ఓటు వేయగా 65 మంది వ్యతిరేకించారు.దీంతో బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లుకు ట్రంప్ కూడా పరోక్షంగా మద్దతు పలికారు. అయితే,కొన్ని రోజుల తర్వాత అనూహ్యంగా ఆయన టిక్‌టాక్ వాడకం మొదలుపెట్టారు. దీంతో యాప్ నిషేధంపై తన నిర్ణయాన్ని మార్చుకుంటున్నట్లు ట్రంప్ వెల్లడించారు. ఇటీవల అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోనూ టిక్‌టాక్ నిషేధంపై మాట మార్చారు. తాను అధికారంలోకి వస్తే టిక్‌టాక్‌ను నిషేధించబోనని స్పష్టం చేశారు.

## 'పుష్ప' స్టైల్‌లో నితీశ్ రెడ్డి సెలబ్రేషన్స్..

### అంబటి సెటైరికల్ ట్వీట్!



మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న భారత్, ఆస్ట్రేలియా నాలుగో టెస్టులో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి అజేయ సెంచరీతో అదరగొట్టిన విషయం తెలిసిందే. అయితే, అంతకుముందు అతని అర్ధ శతకం సెలబ్రేషన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. పుష్ప స్టైల్లో తగ్గేదేలే అంటూ అల్లు అర్జున్ ను అనుకరించాడు. కాగా, వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు.. నితీశ్ రెడ్డి సెలబ్రేషన్స్ తాలూకు వీడియోను పంచుకుంటూ సెటైరికల్ ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వంపై పరోక్షంగా ఆయన సెటైర్లు వేశారు. "ప్రపంచాన్నే ప్రభావితం చేస్తున్న పుష్ప హీరోను వేధిస్తూ తెలుగు సినిమాని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తానంటే నమ్మేదెలా అబ్బా" అని ఆయన ట్వీట్ చేశారు. ఇటీవల తెలంగాణలో జరిగిన పరిణామాలపైన ఆయన వ్యంగ్యంగా ఈ ట్వీట్ చేశారని పలువురు కామెంట్లు చేస్తున్నారు.

# డైవర్షన్ పొలిటిక్స్




సాధారణంగా రాజకీయాలు ప్రభుత్వ పరిపాలనను శాసిస్తాయి. ప్రజాప్రభుత్వాలు విధానాలకు లోబడి పనిచేయాలి. ప్రతిపక్షం నిరంతరం సర్కారుపై నిఘా పెట్టడం, ఆందోళనలు, ఉద్యమాలు చేయడం సహజం. అధికారం కోసం అలవికాని హామీలిచ్చి పబ్బంగడుపుకునే ప్రభుత్వాలు ఎదురుదాడికి దిగడం, అవసరమైన సామ, దాన పద్ధతులు వదిలేసి దండనకు తెగబడటం మనం చూస్తూనే ఉన్నాం. ప్రజా సమస్యలను పరిష్కరించలేని నిస్సహాయత, అశక్తత ఉన్నప్పుడు ప్రభుత్వాలు, ప్రభుత్వాధినేతలు ప్రతిపక్షంపైనా, విధానాలను ప్రశ్నించిన రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యక్తులు, సంస్థలు, పార్టీలపై అభాండాలు వేయడం, అసత్య, ఆరోపణలు చేయడం నేడు దేశ రాజకీయాల్లో పరిపాటిగా మారింది. హుందాతనం కొరవడుతుందని చెప్పడానికి ఈ పరిస్థితులే నిదర్శనం. కేంద్రంలోని మోడీ సర్కారు ఇందులో అందేవేసిన చేయి. ప్రభుత్వ పాలనపరంగా జనం సమస్యలు పరిష్కరించ లేనప్పుడు రాజకీయ అలజడిని రేపడం నేడు బీజేపీ సర్కారు చేస్తున్న కుట్ర విద్య. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినప్పుడు దేశవ్యాప్తంగా మోడీ సర్కారుపై రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆందోళనలు ఉప్పెనలా లేచాయి. కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు సైతం ప్రశ్నించాయి. జీఎస్టీ పేర అడ్డగోలుగా రాష్ట్రాల నిధులు, అధికారాలను చెరబట్టిన మోడీ ప్రభుత్వం సమాఖ్య తత్వాన్ని బొందపెట్టి మరీ రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపరిచే చర్యలకు తెగించింది. ఢిల్లీ ప్రభుత్వాన్ని సైతం ఇరుకునపెట్టేందుకు పూనుకుంది. ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే ఎదురుదాడి చేయడమేగాక అబద్ధాలు, అసత్యాలను ప్రచారం చేయడంలో బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ నాలుగడుగులు ముందే ఉంటుంది. తద్వారా సమస్యలను పక్కదారి పట్టించే వ్యూహం అమలుచేస్తున్నది. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 86 వేల కోట్ల నిధులు ఇవ్వకుండానే ఇచ్చినట్టుగా సాక్షాత్తు రాజ్యాంగ వ్యవస్థ పార్లమెంటులో కేంద్ర మంత్రి పచ్చి అబద్ధం చెప్పడం, దాన్ని బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారంలో పెట్టడం వాస్తవాలను మరుగున తొక్కడమే. నిజాలు ప్రజల దృష్టికి పోకుండా చేయడమే. తాజాగా ముగిసిన పార్లమెంటు సమావేశాల్లోనూ ప్రజాసమస్యలపై చర్చకు బీజేపీ మోకాలడ్డింది. జమిలి ఎన్నికల బిల్లును పాస్ చేసుకునేందుకు హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై పరుషమైన వ్యాఖ్యలు చేసి జనాన్ని రెచ్చగొట్టారు. దీంతో అలజడి చెలరేగింది. ఇదే అదనుగా జమిలీకి గ్రీన్‌సిగల్ ఇచ్చుకున్నారు. అదానీ అవినీతిపై దేశంలో అనేక విమర్శలు వచ్చి ఆందోళనలు జరిగినా, అమెరికాలో కేసు నమోదైనా ప్రధాని మోడీ నోరువిప్పకపోవడం విడ్డూరం. స్వార్థ ప్రయోజనాలు రాజకీయాలతో జనంగోడు ఎజెండా కావడం లేదు. కాదు, కాదు కానియ్యడం లేదు. పరిపాలనలో బీజేపీ భావోద్వేగాలను పరకాయ ప్రవేశం చేయించడాన్ని ఎంతమాత్రం సహించకూడనిది. కేంద్రం ఈడీ, సీబీఐ, ఐటీ తదితర రాజ్యాంగ సమస్థలను తమ మతోన్మాద రాజకీయాల కోసం పావుగా వాడుకుంటున్నది. అధికారమే పరమావధిగా అడుగులేస్తున్నది. ఏదైనా ప్రజా సమస్య ముందుకొచ్చినప్పుడు అయోధ్య, కాశీ అంటూ సెంటిమెంటు తెర లేపుతున్నారు. రాజకీయాలతోపాటు ప్రభుత్వాల పరిపాలనలోనూ ఆరోగ్యకరమైన వాతావరణం కొరవడుతుడుతున్నది. హుందాతనం లోపిస్తున్నది. ఈ పరిస్థితుల్లో ఇటు పాలకపక్షం, అటు ప్రతిపక్షం నుంచి యువతకు, భవిష్యత్ తరాలకు ఎలాంటి విలువలు, ఆదర్శాలను వారసత్వంగా అందిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రధానంగా చట్టసభల్లో విధానాలపై సద్విమర్శలు చేసే బదులు వ్యక్తిగత దూషణలకు దిగడం సామాన్యుల సమస్యలపై చర్చలు అర్థాంతరంగా ముగుస్తున్నాయి. పథకాలు అమలుచేయలేక హైడ్రాను ముందుతెచ్చారనీ, అల్లు అర్జున్‌పై తప్పుడు కేసు పెట్టి రేవంత్ సర్కారు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నదని బీజేపీ చెప్పడం దొంగే దొంగా దొంగా అనే చందంగా ఉంది. సందట్లో సడేమియా పాత్రకే పరిమితమవుతున్న రాష్ట్ర బీజేపీ, కేంద్రం నుంచి నిధులు తెచ్చి రాష్ట్రాభివృద్ధికి సహకరించే ఆలోచనకు స్వస్తిచెప్పింది. స్థానిక పాలకపక్షంపై విమర్శలు చేస్తూ రాజకీయ పబ్బానికి అలవాటుపడింది. ఇక్కడి కేంద్ర మంత్రులు చేష్టలుడిగిపోయారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రజలు ఆ పార్టీ బలాన్ని తగ్గించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తగిన గుణపాఠం నేర్చుకోవాల్సి వస్తుంది. పారా హుషార్.

# కులీనుల గుప్పెట్లో అమెరికా!




విచిత్రం ఏంటంటే రాజకీయ నాయకులు, మీడియా రష్యా గురించి గానీ, పుతిన్ గురించి గానీ మాట్లాడాల్సి వచ్చినప్పుడు 'కులీన పరిపాలన' అన్న పదం తరచూ వాడుతుంటారు. పుతిన్ హయాంలో కులీనులు మహా శక్తివంతంగా ఎలా తయ్యారో కూడా వివరిస్తుంటారు. కానీ అమెరికాలోను, ఇతర దేశాల్లోను జరుగుతున్న వ్యవహారాలను ఉదహరించేటపుడు ఇదే 'కులీన పరిపాలన' అన్న పదం మనకు చాలా అరుదుగా వినబడుతుంటుంది. నిజానికి 'కులీన పరిపాలన' అనేది ప్రపంచవ్యాప్త నైజంగా చలామణి అవుతున్నది. దీని ప్రధాన స్థావరం అమెరికానే. వాస్తవం ఇదే. కానీ ఈ నిజాన్ని ఇక్కడ మాట్లాడడానికి ఎవరూ ఇచ్చగించరు. అతి కొద్ది మంది శత కోటీశ్వరులు ప్రపంచ అర్థిక వ్యవస్థతో సింహ భాగాన్ని సొంతం చేసుకుని నియంత్రిస్తున్నారు. ఈ మాటకు తిరుగులేదు. అంతే కాదు! వాళ్లే ఇవాళ అవినీతికర ప్రచార ఆర్థిక వ్యవస్థ ద్వారా అమెరికన్ ప్రభుత్వాన్ని సొంతం చేసుకుని, నియంత్రిస్తున్నారు. 2020వ సంవత్సరం నుండి లెక్క తీస్తే ప్రపంచంలో 50 కోట్ల మంది ప్రజానీకం పేదరికంలోకి జారిపోతే, కేవలం ఐదుగురు అతి సంపన్నులు గంటకు 14 మిలియన్ డాలర్ల సంపాదనతో తమ సంపదను, రెట్టింపు చేసుకున్నారు. ప్రపంచంలో అత్యంత సంపన్న శ్రేణిలో ముందు వరుసలో ఉన్న ఎలన్ మస్క్ ఎన్నికల రోజు నుండి ఈ రోజు వరకు 120 బిలియన్ డాలర్ల ఆదాయం గడించాడు. 120 బిలియన్ డాలర్లు. అర్థమవుతుందా! ఆ తరువాత వరుసలో ఉన్న జెఫ్ బెజోస్ (అమెజాన్) గత నెలలో 67 బిలియన్ డాలర్లు పోగేసుకున్నాడు. మార్క్ జుకర్‌బర్గ్ (మెటా–ఫేస్‌బుక్, వాట్సప్ అధిపతి) ఈ ఏడాది 90 బిలియన్ డాలర్ల సంపద పోగేసుకున్నాడు. అంటే ప్రపంచంలోనే అత్యంత సంపన్నులైన శత కోటీశ్వరులు అనూహ్యమైన స్థాయిలో సంపద పోగేసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంపన్నులలో పైశ్రేణి 1 శాతం మంది ఒక్క దశాబ్ద కాలంలో 42 ట్రిలియన్ డాలర్ల సంపదను కైవశం చేసుకున్నారు. ఇదే దశాబ్ద కాలంలో 50 శాతం మంది అట్టడుగు స్థాయి ప్రజానీకం జీవన ప్రమాణాలు ఏ మాత్రం మెరుగు పడలేదు. ఇంకా స్పష్టంగా చెప్పుకోవాలంటే ఈ భూమి మీద ఉన్న 95 శాతం జనాభా సంపద కన్నా 1 శాతం ప్రపంచ కుబేరుల సంపద హెచ్చుగా ఉన్నది. పన్ను రహిత స్వర్గధామాలుగా పిలవబడే కేమాన్ దీవులలో ఈ ప్రపంచ కుబేరులు 32 ట్రిలియన్ డాలర్లు దాచిపెట్టుకున్నారు. అంటే ప్రభుత్వాలకు చెల్లిరచాల్సిన పన్నులు ఎగవేశారన్నమాట. ప్రభుత్వమేమో నిధుల కొరతతో సతమతం అవుతుంటుంది. వీళ్లు మాత్రం ఎగవేసిన పన్నులను బొక్కసాలలో దాచిపెట్టుకుంటూ వుంటారు. వీళ్లు తమ సంపదను కాపాడుకోడానికి 'పలుకుబడిని' కొనుగోలు చేస్తారు. మరీ ముఖ్యంగా ఎన్నికలను కూడా. అమెరికాలో అపర కుబేరుల సంఖ్య మొత్తం జనాభాలో 0.0005 శాతం. వాస్తవానికి వీళ్లు లెక్కలోకి రారు. కాని వీళ్లు 2024 అధ్యక్ష ఎన్నికల వ్యయంలో 18 శాతం ఖర్చు భరించారు. వాళ్లు ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది ఈ ఎన్నికలను కొనుగోలు చెయ్యడానికే. ఈ సారి అధ్యక్ష ఎన్నికలలో 150 బిలియనీర్ కుటుంబాలు 2 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాయి. ఎలన్ మస్క్ ఒక్కడే డొనాల్డ్ ట్రంప్‌కి దన్నుగా 277 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాడు. 'ఒక్కడే 277 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాడా?' అని ఆశ్చర్యపడకండి. అది అతని పెట్టుబడి. అందుకు తగిన ప్రతిఫలంగా కాంట్రాక్టులు దక్కించుకున్నాడు (ప్రభుత్వంలో పదవి కూడా). ఆయుధ తయారీ పరిశ్రమాధిపతులు ఈ ఎన్నికలలో 38 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. ఇందుకుగాను రక్షణ వ్యయానికి కేటాయించే బిలియన్ల కొద్దీ డాలర్లలో తమ వాటా సంపాదించుకుంటారు. అవినీతి మార్గాల్లో ఎంత ప్రజాధనం దుబారా అవుతోందో గమనించండి. ఎరుపాక్ (ఎ.ఐ.పి.ఎ.సి) సంస్థ ఇజ్రాయిల్, నెతన్యాహు పచ్చి మితవాద విధానాల పట్ల, గాజా హత్యాకాండ పట్ల విమర్శనాత్మకంగా వ్యవహరించిన సెనెటర్‌ను ఓడించడానికి 100 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఇప్పుడు అమెరికాలో నడుస్తున్నది ప్రజాస్వామ్యం కాదని అర్థం చేసుకోవడానికి మీకు రాజకీయ అర్థశాస్త్రంలో పి.హెచ్.డి పట్టా ఉండాల్సిన అవసరం లేదు. ఇది ఒక వ్యక్తి, ఒక ఓటు స్వామ్యం కాదు. ఓ గుప్పెడు మంది మన భవిష్యత్తును నిర్ణయిస్తున్నారు. దీనినే 'కులీన పరిపాలన' అంటాం. ఈ కులీన శక్తులే అమెరికాలోనూ, ప్రపంచంలోని ఇతర దేశాల్లోనూ రాజ్యం చేస్తున్నాయి. ఈ కులీన శక్తులే పర్యావరణం, పేదరిక నిర్మూలన, కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాల్లో మెరుగుదల వంటి అన్ని అంశాలలో ప్రభుత్వ విధానాలను శాసిస్తాయి. రాబోయే కొద్ది నెలల్లో ఈ కులీన శక్తులు మన రోజువారీ జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించబోతు న్నాయి? ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగవేసి అక్రమ సంపదను ఎలా దోచుకని దాచుకుంటున్నాయి. ట్రంప్ అధికార యంత్రాంగాన్ని ఏ విధంగా ప్రభావం చూపబోతున్నాయి? అనే అంశాలపై ప్రజానీకాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి. సమాజం పట్ల ఆపేక్ష ఉన్న వారంతా ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నా.

# మానసిక ఆరోగ్యంపై 'సెల్‌ఫోన్' దెబ్బ



అరచేతిలో ఇమిడే విజ్ఞాన సర్వస్వం 'స్మార్ట్ ఫోన్'. బాల్యాన్ని అథఃపాతాళానికి తొక్కుతున్నదీ ఇదే స్మార్ట్ ఫోన్. పదేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్ ఎక్కువ ఉపయోగిస్తున్న బాలబాలికలు సగం మంది యుక్తవయసుకు వచ్చేసరికి వివిధ రకాల మానసిక రుగ్మతల బారినపడుతున్నారు. విద్యార్థుల ఏకాగ్రతను, చదువును, సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తోంది. బంగారు భవిష్యత్తును ఛిద్రం చేస్తున్న స్మార్ట్ ఫోన్ల ఉచ్చులో చిక్కుకోవడం సభ్య సమాజాన్ని కలచివేస్తోంది. పిల్లలకు డిజిటల్ పరిజ్ఞానం పెరుగుతుందని, ఆన్‌లైన్‌లో నేర్చుకుంటారని స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్లెల్‌లను చేతికిస్తే భవిష్యత్తులో మానసిక సమస్యల బారినపడటం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కరోనా అనంతరం పిల్లల అలవాట్లు, మానసిక ప్రవర్తనల్లో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయి. పాఠశాలలు దీర్ఘకాలం మూతపడటంతో టివి, ట్యాబ్, ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, సీరియల్స్, వెబ్ సిరీస్, ఆన్‌లైన్ గెమ్‌షోలు వారికి వినోద సాధనాలు, కాలక్షేప వేదికలుగా మారాయి. కొంతమంది పిల్లలు వినోదం మాటున అశ్లీల, హింసాత్మక దృశ్యాలు చూడటం ద్వారా దారి తప్పుతున్నారు. వీటన్నింటి ప్రభావంతో బాలల్లో దూకుడు, అవాంఛనీయ నిర్ణయాలు, అసంకల్పిత ఆలోచనలు మితిమీరుతున్నాయి. ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, చికాకు పెరిగిపోతున్నాయి. చిన్న విషయాలకే తీవ్రంగా స్పందిస్తున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు పాల్పడుతున్నారు. పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగి, నేరస్థులుగా మారుతున్నారు. కన్నతల్లిని హతమార్చడం, యువకుడిని ముగ్గురు పిల్లలు కలిసి చంపడం, ఓ బాలుడి ఆత్మహత్య, మతిస్థిమితం కోల్పోవడం, దొంగతనానికి పాల్పడటం వంటి సంఘటనల వెనుక ప్రధాన సూత్రధారి స్మార్ట్ ఫోన్. బాల్యంలోనే స్మార్ట్ ఫోన్‌ను అందుకున్నవారు, యుక్త వయసుకు వచ్చాక ఆత్మహత్య ఆలోచనలు పెరగడం, ఇతరుల పట్ల దూకుడుగా వ్యవహరించడం, వాస్తవికత నుంచి దూరంగా పలు రకాల భ్రాంతులకు గురికావడం వంటి సంఘటనలు ఏయేటి కాయేడు పెరుగుతున్నట్లు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ సేపియన్ ల్యాబ్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడించింది. మన దేశంతో సహా 40 దేశాల్లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు తేటతెల్లమయ్యాయి. ఊహ తెలియని ఆరేళ్ల వయసులోనే బాలికలు స్మార్ట్ ఫోన్‌ను వినియోగించడం ప్రారంభించిన 74% మంది తీవ్రమైన మానసిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఇక పదేళ్ల వయసులో మొదటి స్మార్ట్ ఫోన్ అందుకున్నవారిలో 61% మంది, పదిహేనేళ్లకు వాడటం మొదటిపెట్టినవారిలో 52% మంది మానసిక దుష్ప్రభావాలకు లోనయినట్లు గుర్తించారు. ఇక బాలుర విషయానికొస్తే, ఈ ప్రభావం కాస్త తక్కువగా ఉన్నప్పటికీ, ఆరేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్‌ను వాడటం మొదలుపెట్టిన వారిలో 42%, 18 ఏళ్లలో ఇది 36% ఉంది. స్మార్ట్‌ఫోన్ విప్లవానికి ముందు పిల్లలు చాలా సమయం కుటుంబంతో, స్నేహితులతో గడిపేవారు. ఇప్పుడీ పరిస్థితి లేదు. సమాజంలో తమ భాగస్వామ్యానికి తగినట్లుగా సాధన లేకపోవడం, తోటివారితో కలవకపోవడంతో ప్రవర్తన తీరు సంక్లిష్టంగా మారుతోంది. డిజిటల్ ఉపకరణాలు, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, గేమ్‌షోలు, వెబ్ సిరీస్ తదితరాలకు బానిసలుగా మారుతుండటంతో పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయి. వారు నేరస్థులుగా మారడానికి కారణమవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి. 13 ఏళ్ల వయస్సు నుంచే పిల్లలు సొంతంగా సెల్ ఫోన్ కొనుక్కుంటున్నారని, 917 ఏళ్ల వయసు పిల్లల్లో 30% మేరకు సొంత ఫోన్లు ఉన్నాయని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) అధ్యయనం తేల్చింది. ఈ వయసు పిల్లల్లో 43% ఇన్‌స్టాగ్రామ్, 37%పైగా ఫేస్‌బుక్ ఖాతాలు కలిగి ఉన్నారని గుర్తించింది. 810 వయసు పిల్లలు సగటున రోజుకు ఎనిమిది గంటలు, కౌమర దశ చిన్నారులు 11 గంటల దాకా ఎలక్ట్రానిక్ తెరలతో గడుపుతున్నట్లు అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ తెలిపింది. టీనేజ్ పిల్లల్లో ఇదివరకు ఏడు నుంచి ఎనిమిది శాతం మధ్య ఉన్న మానసిక సమస్యలు కరోనా అనంతరం 15 శాతానికి పెరిగినట్లు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్‌హాన్స్) పరిశీలనలో తేలింది. ఇందుకు భిన్నంగా పీయర్సన్స్ గ్లోబల్ లెర్నర్స్ సంస్థ చేపట్టిన సర్వే ఉంది. చిన్నారుల మానసిక ఆరోగ్యానికి సామాజిక మాధ్యమాలు, వీడియో గేమ్‌లు దోహదం చేస్తున్నాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. వీడియో గేమ్‌లతో మంచి జరుగుతుందని 40% మంది, సామాజిక మాధ్యమాలతో మానసికంగా ఎదుగుతారని 30% మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ విద్యాబోధన పట్ల కూడా 27% మంది తల్లిదండ్రులు సానుకూలత వ్యక్తపరిచారు. పాఠశాలల్లో తమ పిల్లలకు, సిబ్బందికి ఉచితంగా మానసిక ఆరోగ్య సేవలను అందించాలని ప్రపంచవ్యాప్తంగా 92% మంది తల్లిదండ్రులు భావించారు. ప్రాథమిక విద్యా దశలోనే ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తే బాగుంటుందని 53% మంది తల్లిదండ్రులు అనుకుంటున్నారని సర్వే తెలిపింది. తమ పిల్లల మానసిక ఆరోగ్య సంబంధ విషయాల గురించి ఉపాధ్యాయులు తమతో చర్చిస్తుంటారని 26% మంది తెలిపారు. కొత్త కొత్త యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తున్న ఆధునిక సమాజం, అదే స్థాయిలో మనుషులకు సవాల్ విసురుతున్నాయి. సెల్ ఫోన్ చెరలో నేడు పిల్లలు విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకోవడం బాధ కలిగించే విషయం. చేతిలో పాఠ్యపుస్తకం ఉండాల్సిందిపోయి సెల్‌ఫోన్ చేరింది. జనాభాలో ఎనభై శాతం పైగా దీనిని వాడుతున్నారు. తరగతి గదిలో గురువు చెప్పే అంశాలపై శ్రద్ధ పెట్టాల్సిన విద్యార్థులు ఏకాగ్రత కోల్పోయి నిత్యం సెల్ ఫోన్‌పై దృష్టి పెట్టి విలువైన సమయం వృథా చేస్తున్నారనేది పరిశోధకుల అభిప్రాయం. సెల్‌ఫోన్ విద్యార్థులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెచ్చరించింది. దీనివల్ల దృష్టి మందగించడం, ఆందోళన కలగటం, నిద్రాభంగం, అనైతిక కార్యకలాపాలు తద్వారా ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంది. అంతేకాక 'నోమోఫోభియా' అనే మానసిక వ్యాధికి గురవుతున్నారని వైద్యులు సూచించటం ఆలోచించాల్సిన విషయం. మనిషి జీవితంలో అత్యంత క్రియశీలక పాత్ర పోషించే 'టీనేజ్' దశ లో పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఉండాలి. శారీరక, మానసిక మార్పులను పసిగట్టాలి. లోపాలు, అసహజమైన పద్ధతుల్లో వారి ప్రవర్తన ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే సక్రమ మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి. క్రియాశీలక భవిష్యత్తుకు ఆటంకం కల్పించే సెల్‌ఫోన్ పట్ల జాగరూకత లేకపోతే భవిష్యత్తుకు విఘాతం కలిగే అవకాశముంటుందని గుర్తించాలి.

## తెలంగాణలో మళ్ళీ పడిపోయిన ఉష్ణోగ్రతలు



తెలంగాణ : తెలంగాణలో మళ్ళీ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చలి వాతావరణం రోజురోజుకూ పెరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కనిష్ట రాత్రి ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక తెలంగాణలో రెండు రోజులు వానలతో చలి తీవ్రత ఎక్కువగా పెరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో మరోసారి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. పలుచోట్ల పొగమంచు కమ్ముకుంది. సంగారెడ్డి జిల్లా కోహిర్ 13.1, నల్లవల్లి 14.2, అల్గోల్ 14.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా.. మెదక్ జిల్లా శివంపేట 13.9, కాగజ్ మద్దూర్ 15.2 డిగ్రీల ఉష్ణోగ్రత, సిద్దిపేట జిల్లా అంగడి కిష్టాపూర్ 14.9, కొండపాక 15.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి. అయితే సాధారణంగా తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్‌లో చలి ఎక్కువగా ఉంటుంది. కానీ తెలంగాణలో గత నెల నవంబర్‌లోనే చలి మొదలై అల్పపీడన ప్రభావంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. అంటే ఈ చలిని తెలంగాణ ప్రజలు మరికొద్ది రోజులు భరించాల్సిందే. ఈ అల్పపీడన ప్రభావం ముగిసిన తర్వాత కూడా తెలంగాణలో చలిగాలులు కొనసాగుతాయి. ఎందుకంటే సాధారణంగా చలికాలం జనవరిలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ నెల మధ్యలో వచ్చే సంక్రాంతి పండుగ సమయంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఫిబ్రవరిలో ఈ చలి తీవ్రత తగ్గుతుంది.

## సంక్రాంతికి విస్తరణ




అమరావతి : మంత్రివర్గాన్ని విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సంక్రాంతి సందర్భంగా మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు తెలుగుదేశం కార్యాలయం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన్ను ఎంఎల్‌సిగా చట్టసభల్లోకి పంపే అవకాశం ఉందని భావిస్తున్నారు. నాగబాబుతో పాటు టిడిపి నుండి మరో బిసి సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నారు. గాజువాక ఎమ్మెల్యే, ప్రస్తుత టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును క్యాబినెట్లోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశానికి గట్టి పట్టున్న ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ముగ్గురు మంత్రులు ఉన్నారు. విశాఖ సిటీ నుండి ఒక్కరిని కూడా తీసుకోలేదు. రాష్ట్రం మొత్తం మీద విశాఖ నగరానికి చెందిన టిడిపి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చింది. వారిలో పల్లా శ్రీనివాసరావుకు 95 వేలకు పైబడి భారీ మెజార్టీ వచ్చింది. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ ఆయనదే కావడం విశేషం. ఈ నేపథ్యంలో బిసి సామాజికవర్గం కోణంలో ఆయనను క్యాబినెట్లోకి తీసుకుంటారనే వార్తలు వినవస్తున్నాయి. దీంతోపాటు రాయలసీమ జిల్లాల నుండి మరో కీలకమైన మహిళా నేతను కూడా క్యాబినెట్లోకి తీసుకుంటారనే చర్చ జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణ అనే ప్రచారం మొదలవడంతో ఏ ప్రాంతం నుండి ఎవరిని తీసుకుంటారనే చర్చలు జరుగుతున్నాయి.

## ఉత్తరకొరియా సైనికుల మృతి..జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు



కీవ్:రష్యా తరపున యుద్ధం చేసేందుకు వచ్చిన ఉత్తరకొరియా సైనికులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. ఉత్తర కొరియా సైనికులకు కనీస రక్షణ సౌకర్యాలు కల్పించకుండా రష్యా వారిని యుద్ధరంగంలోకి దించిందని జెలెన్‌స్కీ ఆరోపించారు. యుద్ధంలో పోరాడుతూ గాయపడిన కొందరు ఉత్తర కొరియా సైనికులను తమ సైన్యం బంధించిందని,అయితే ఆ తర్వాత వారు చనిపోయారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఉత్తరకొరియా సైనికులను తాము కాపాడలేకపోయామని జెలెన్‌స్కీ చెప్పారు. ఉత్తర కొరియా సైనికుడొకరు ఉకక్రెయిన్‌కు బందీగా చిక్కారని దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థ వెల్లడించిన కొద్ది సేపటికే జెలెన్‌స్కీ స్పందించడం గమనార్హం.ఎంత మంది ఉత్తరకొరియా సైనికులు తమకు చిక్కి చనిపోయారన్నది మాత్రం జెలెన్ స్కీ వెల్లడించలేదు. సౌత్ కొరియా ఇంటెలిజెన్స్ తెలిపిన దాని ప్రకారం దాదాపు వెయయ్యి మంది దాకా ఉత్తరకొరియా సైనికులు ఉక్రెయిన్ చేతిలో చనిపోయారని తెలుస్తోంది. మొత్తం 3వేల మంది దాకా ఉత్తరకొరియా సైనికులు తమతో యుద్ధంలో పాల్గొని మరణించారని జెలెన్‌స్కీ గతంలో చెప్పిన విషయం తెలిసిందే.

## అమెరికన్లు పిల్లల్ని తప్పుడు మార్గంలో పెంచుతున్నారు



వాషింగ్టన్: భారత్ వంటి దేశాల నుంచి నిపుణులైన సిబ్బందిని నియమించుకోవడాన్ని పూర్తిగా ఆపేయాలంటూ మాగా (మేక్ అమెరికా గ్రేట్ అగైన్) వేదిక మళ్లీ డిమాండ్ చేస్తున్న వేళ.. భారతీయ అమెరికన్ వ్యాపార వేత్త, అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన వివేక్ రామస్వామి చేసిన వ్యాఖ్యలు వివాదం రేపాయి. అమెరికా అధ్యక్షుడిగా మరికొద్ది రోజుల్లో పగ్గాలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ భారతీయ అమెరికన్ వెంచర్ కేపిటలిస్ట్ శ్రీరాం కృష్ణన్‌ను కృత్రిమ మేథ సీనియర్ విధాన సలహాదారుగా ఇటీవల నియమించడం తెలిసిందే. ఈ నియామకంపై మాగా వేదిక విమర్శలు గుప్పిస్తోంది. ఇలాంటి చర్యలు అమెరికా ఫస్ట్ లక్ష్యాన్ని పక్కదారి పట్టిస్తాయని అంటోంది. ఇమిగ్రేషన్ విధానాల వల్లే అమెరికన్లకు అవకాశాల్లేకుండా పోతున్నాయని మరి కొందరు వాదిస్తున్నారు. అయితే, వివేక్ రామస్వామి మరో కోణంలో చేస్తున్న వాదించారు. అసలు సమస్య ఇమిగ్రేషన్ విధానాల్లో లేదని, అమెరికా సంస్కృతిలో పిల్లల పెంపకంలో లోపమే కారణమంటూ 'ఎక్స్'లో వ్యాఖ్యానించారు. అమెరికన్ యువతలో సహజంగానే నైపుణ్యం ఉందని, అయితే దానిని పెంపొందించడంలో వ్యవస్థాగతంగా విఫలమైందన్నారు. గణిత మేధావులు, ఉన్నత విద్యావంతులను వదిలేసి అలంకార పదవుల్లో ఉన్న వారిని పొగుడుతుండటమనే సంస్కృతే ఇందుకు కారణమన్నారు. అదే సమయంలో, వలసదారుల కుటుంబాలు తమ పిల్లలను విద్యారంగంలో నిష్ణాతులుగా మార్చి, క్రమశిక్షణతో పెంచుతున్నాయని తెలిపారు. సామాజిక కార్యక్రమాలు, టీవీ వీక్షణం వంటివాటిపైనా ఆంక్షలు పెడుతుంటాయన్నారు. ఫలితంగా ఈ కుటుంబాల నుంచి నాయకులు తయారవడం మామూలేనన్నారు. ఈ వ్యాఖ్యలపై మాగా వేదిక భగ్గుమంది. వలసదారులకు, హెచ్-1బీ వీసాదారులకు అనుకూలంగా మాట్లాడుతున్నారంటూ వివేక్ రామస్వామిపై ఎదురుదాడికి దిగింది.

# శ్రీశైలం జలాశయం ఖాళీ!

- 862 అడుగుల్లో 112.21 టీఎంసీలకు తగ్గిన నీటి నిల్వ
- ఎడమ కేంద్రంలో యథేచ్ఛగా తెలంగాణ జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి
- దిగువన నీటి అవసరాలు లేకున్నా 35,315 క్యూసెక్కులు తరలింపు
- కృష్ణా బోర్డ్ ఉత్తర్వులను తుంగలో తొక్కిన తెలంగాణ జెన్‌కో
- అయినా నోరుమెదపని ఏపీ ప్రభుత్వం
- ఇలాగైతే జనవరి 15 నాటికే శ్రీశైలం ప్రాజెక్టు ఖాళీ
- అవుతుందంటున్న అధికారులు
- రాయలసీమతోపాటు తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగు, తాగునీటి కష్టాలే



అమరావతి: దిగువన తాగు, సాగునీటి అవసరాలు ఉన్నప్పుడు కేటాయించిన నీటిని మాత్రమే శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ కేంద్రాల ద్వారా తరలించాలన్న నిబంధనను తెలంగాణ జెన్‌కో తుంగలోకి తొక్కేసింది. కృష్ణా బోర్డు ఉత్తర్వులను ఉల్లంఘించి యథేచ్ఛగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువకు నీటిని తరలించేస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టును ఖాళీ చేస్తోంది. శుక్రవారం సాయంత్రం ఎడమ గట్టు కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 35,315 క్యూసెక్కులను దిగువకు తరలించేస్తోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వ 862 అడుగుల్లో 112.21 టీఎంసీలకు తగ్గిపోయింది. అయినా సరే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నోరుమెదపడం లేదు. తెలంగాణ జెన్‌కో ఇదే రీతిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ పోతే జనవరి 15వ తేదీలోగా శ్రీశైలం ప్రాజెక్టు ఖాళీ కావడం ఖాయమని అధికారవర్గాలు స్పష్టం చేస్తున్నాయి. దీనివల్ల రాయలసీమతోపాటు తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగు, తాగునీటికి ఇబ్బందులు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

### చంద్రబాబు సర్కార్ నిర్వాకం వల్లే...

రాష్ట్ర విభజన నేపథ్యంలో కృష్ణా బోర్డు పరిధిని నిర్దేశిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసే వరకు శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్‌ను తెలంగాణ సర్కార్ నిర్వహించాలని కేంద్ర జల్‌శక్తి శాఖ సూచించింది. కానీ.. శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ గట్టు కేంద్రం తమ భూభాగంలో ఉందని సాకు చూపుతూ దాన్ని తెలంగాణ సర్కార్ తన ఆధీనంలోకి తీసుకుంది. ఇదే సమయంలో నాగార్జునసాగర్ కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్ ఏపీ భూభాగంలో ఉన్నప్పటికీ దాన్ని కూడా తెలంగాణ తన ఆధీనంలోకి తీసుకుంది. దీనిపై అప్పటి చంద్రబాబు సర్కార్ చూసీచూడనట్లు వ్యవహరించింది. తెలంగాణ, ఏపీలో టీడీపీ ప్రయోజనాలను కాపాడుకోవాలన్న రెండు కళ్ల సిద్ధాంతం.. ఆ తర్వాత ఓటుకు నోటు కేసులో వ్యక్తిగత ప్రయోజనాల కోసం అప్పట్లో చంద్రబాబు మౌనంగా ఉండిపోయారు. ఆ పాపం పర్యవసానంగానే కృష్ణా బోర్డు అనుమతి లేకుండా అక్రమంగా శ్రీశైలం ప్రాజెక్టులో తెలంగాణ జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువకు నీటిని తరలిస్తూ మన రాష్ట్ర ప్రయోజనాలను హరిస్తూ వస్తోందని రైతులు మండిపడుతున్నారు.

### 'ఏపీ వాదన సహేతుకం కాదు'

అమరావతి: కృష్ణా జలాలపై ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్-89 మార్గదర్శకాల ప్రకారమే వాదనలు వినాలన్న ఏపీ ప్రభుత్వ వాదన సహేతుకం కాదని తెలంగాణ ప్రభుత్వం చెప్పింది. సెక్షన్-89లోని మార్గదర్శకాలు, 2023 అక్టోబర్ 6న అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం-1956లో సెక్షన్ 3 ప్రకారం జారీ చేసిన అదనపు నిబంధనలు రెండూ ఒకటేనని.. రెంటినీ కలిపి వాదనలు వినాలంది. కాలయాపన, తాత్కాలిక ఏర్పాటును అడ్డంపెట్టుకుని నీటిని తరలించడం కోసమే ఏపీ ఆ రెండు భిన్నమైనవని వాదిస్తోందని పేర్కొంది. సెక్షన్-89, సెక్షన్-3 కింద ఇచ్చిన మార్గదర్శకాలు వేర్వేరని భావిస్తే.. తొలుత సెక్షన్-3 కింద వాదనలు వినాలని తేల్చి చెబుతూ జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ)-2లో తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అఫిడవిట్ దాఖలు చేసింది. కేంద్రం 2023 అక్టోబర్ 6న జారీ చేసిన అదనపు నియమ, నిబంధనలపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వలేదని తెలంగాణ తెలిపింది. అందువల్ల సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశంపై విచారించడానికి వీల్లేదన్న ఏపీ వాదన అసంబద్ధమని కొట్టిపారేసింది.

# కూటమి సర్కారు బాధితులకు అండగా ఉంటామని భరోసా

## దారి పొడవునా బ్రహ్మరథం

**అనంతరం రోడ్డు మార్గంలో బెంగళూరుకు పయనం**

**మార్గం మధ్యలో రోడ్డుపైకి తరలి వచ్చిన అభిమాన జనం**

**అందరినీ పలకరిస్తూ, సెల్ఫీలు దిగుతూ ముందుకు సాగిన జననేత**

కడప: వైఎస్సార్ జిల్లాలో నాలుగు రోజుల పర్యటన ముగించుకుని రోడ్డు మార్గంలో బెంగళూరు వెళ్లిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దారిపొడవునా పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం పులివెందుల- బెంగళూరు మార్గంలోని పల్లెల జనమంతా రోడ్డుపైకి వచ్చేశారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. తమ అభిమాన నాయుకుడు ఆ రహదారిలో వెళ్తున్నారని తెలుసుకుని ఆయా గ్రామాల వద్ద రోడ్డుపై తిష్ట వేశారు. దారి పొడువునా జననేతకు బ్రహ్మరథం పట్టారు. వైఎస్ జగన్ సైతం ఏ ఒక్కరినీ నిరాశ పరచకుండా అందరినీ పలకరిస్తూ, సెల్ఫీలు దిగుతూ, అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మార్గం మధ్యలో ఆయా గ్రామాల్లో నేతలందరినీ పేరు పేరునా పలకరిస్తూ ముందుకు సాగారు. అంబకుపల్లి క్రాస్, దొరిగల్లు మీదుగా ముదిగుబ్బ బైపాస్ రోడ్డుకు చేరుకున్న జగన్‌కు.. కాకతీయ దాబా వద్ద కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. వారందరికీ జగన్ అభివాదం చేశారు. తర్వాత కట్టకిందిపల్లె మీదుగా బత్తలపల్లి మండలం రామాపురం చేరుకున్న జగన్ కాన్వాయ్‌ని ప్రజలు ఆపి, జై జగన్ అంటూ నినదించారు. బత్తలపల్లి టోల్‌ప్లాజా వద్దకు కాన్వాయ్ చేరుకునే సరికే భారీ సంఖ్యలో జనం, పార్టీ శ్రేణులు వేచి ఉన్నారు. ఇక్కుడ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు కాన్వాయ్‌కు అడ్డుపడుతూ తమతో మాట్లాడాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో జననేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వాహనంలో నుంచి బయటకు వచ్చి అభివాదం చేశారు. టోల్‌ప్లాజా వద్దనే అడుగడుగునా వాహనానికి అడ్డుపడడంతో జగన్ వాహనంలో నుంచి మూడు సార్లు బయటకు వచ్చి అభివాదం చేయాల్సి వచ్చింది.



### కరచాలనానికి పోటాపోటీ

రాప్తాడులోని నాలుగు రోడ్ల కూడలికి జగన్ కాన్వాయ్ చేరుకోగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అహుడా మాజీ చైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్, భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. జగన్‌తో మాట్లాడటానికి, కరచాలనం చేయడానికి ప్రజలు పోటీ పడ్డారు. మార్గం మధ్యలోని బొమ్మేపర్తి, లింగనపల్లి, హంపాపురం, గొల్లపల్లి, మరూరు, ఎం.చెర్లోపల్లి, చెన్నేకొత్తపల్లి సమీపంలో పార్టీ శ్రేణులు, ప్రజలు, మహిళలు ఎక్కడికక్కడ ఘన స్వాగతం పలికారు. సోమందేపల్లి వై.జంక్షన్ వద్ద శ్రీసత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్, వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, చిలమత్తూరు మండలానికి సమీపంలోని బాగేపల్లి టోల్‌ప్లాజా వద్ద హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఇక్కడ జగన్‌తో కరచాలనం చేసేందుకు యువతీ యువకులు పోటీపడ్డారు. టోల్ ప్లాజా దాటేందుకు సుమారు గంట సమయం పట్టడం గమనార్హం. జగన్‌ను చూసేందుకు వచ్చిన జనాన్ని, పార్టీ శ్రేణుల్ని నిలువరించడానికి ఏపీ, కర్ణాటక పోలీసులు శ్రమించాల్సి వచ్చింది.

### అక్రమ కేసులకు భయపడొద్దు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దని, పార్టీ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ బాధితులకు భరోసా ఇచ్చారు. ఇటీవల చిలమత్తూరు మండల టీడీపీ కన్వీనర్ రంగారెడ్డి చేసిన దాడిలో శివప్ప, అతని సోదరుడు వెంకట్‌తో పాటు మత్సేంద్ర, నారాయణప్ప, పవన్ గాయపడ్డారు. అయితే.. పోలీసులు బాధితులపైనే అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో వారంతా పెద్దనపల్లి వద్ద వైఎస్ జగన్‌ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. అన్యాయంగా కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేయించారని వాపోయారు. వారి కష్టాన్ని ఓపికగా విన్న జగన్.. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అక్రమ కేసులకు భయపడొద్దని వారికి ధైర్యం చెప్పారు.

# ఏకచక్రపురం.. నవనాథపురం

- ఘనచరిత్రను ఇముడ్చుకున్న ఇందూరు చుట్టుపక్కల ప్రాంతాలు
- పౌరాణిక ప్రాశస్త్యం, చారిత్రక నేపథ్యంతో బోధన్‌గా రూపాంతరం చెందిన ఏకచక్రపురం
- నవసిద్ధుల నేపథ్యం నుంచి ఆర్మూర్‌గా మారిన నవనాథపురం

నిజామాబాద్: అశ్మక రాష్ట్రంగా ప్రస్థానాన్ని ప్రారంభించి.. ఇందూరు వరకు నామాంతరం చెందిన నిజామాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలు పౌరాణిక, ప్రాచీన చారిత్రక నేపథ్యాన్ని ఇముడ్చుకున్నాయి. మంజీర, గోదావరి పరీవాహకంలో ఉండి ప్రాచీన కాలంలో ఏకచక్రపురంగా, బహుధాన్యపురంగా విరజిల్లి, ప్రస్తుతం సాధారణ పట్టణంగా ఉన్న బోధన్ ఎనలేని ప్రాచీన చరిత్రను కలిగి ఉంది. అయితే దీని చరిత్ర నిరంతరం బయటపడుతూనే ఉంది. తవ్వకాలు చేయడంలో నిర్లక్ష్యం కారణంగా దీని చరిత్ర ఆశించిన స్థాయిలో వెలుగు చూడటం లేదనేది చరిత్రకారుల అభిప్రాయం. ఇక్కడ ఎన్ని తవ్వకాలు జరిపితే అంత చరిత్ర బయటపడే అవకాశముంది. ఈ విషయంలో పాలకులు అంతగా దృష్టి సారించకపోవడంతో.. పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల ఘనమైన చరిత్ర బయటకు రావడం లేదని పలువురి వాదన. పౌరాణిక నేపథ్యం ప్రకారం ఈ ప్రాంతాన్ని పరశురాముడు తన చక్రంతో రక్షించడంతో పాటు చక్రతీర్థమనే చెరువును నిర్మించడంతో ఏకచక్రపురంగా పేరుపొందినట్లు పలువురు చెబుతున్నారు. పౌరాణిక సాహిత్యంలో, జైన సాహిత్యంలో, బౌద్ధ సాహిత్యంలో బోధన్ ప్రాశస్త్యం ఉంది. మహాభారతంలో వసుమతి, పద్మపురం నామాలతో, జైన సాహిత్యంలో పోదనపురం నామంతో, బౌద్ధ సాహిత్యంలో పోదన నామంతో పేరొందింది. ఇక ప్రాచీన, మధ్యయుగాల్లో ఈ ప్రాంతం ధన సంపదలతో తులతూగడంతో.. బహుధాన్యపురం పేరుతో పిలిచినట్లు చరిత్ర చెబుతోంది. గొప్ప వర్తక కేంద్రంగా వర్ధిల్లినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి అనేక శాసనాలు, పాత్రలు, శిల్పాలు, నాణేలు లభించాయి.

**అశ్మకుడనే రాజు పాలనలో..**



బోధన్‌లో శిథిలమైన ఇంద్రనారాయణ ఆలయం

ఈ ప్రాంతాన్ని అశ్మకుడనే రాజు పరిపాలించినట్లు మహాభారతంలో ప్రస్తావన ఉందని పలువురు చెబుతున్నారు. ఇక ఈ ప్రాంతాన్ని శాతవాహనులు, ఇక్ష్వాకులు, విష్ణుకుండినులు, వాకాటకులు, బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కాకతీయులు, విజయనగర రాజులు, మరాఠా రాజులు, బహమనీ సుల్తానులు, గోల్కొండ రాజులు, మొఘలులు పరిపాలించారు. ఏకచక్రపురంగా, బహుధాన్యపురంగా చాలాకాలం పేరొందిన ఈ పట్టణం ప్రస్తుతం బోధన్ పేరుతో స్థిరపడింది. ఈ ప్రాంతం గురించి ఎంత శోధిస్తే అంత చరిత్ర బయటపడే అవకాశముందని చరిత్రకారులు స్పష్టం చేస్తున్నారు.

### నాటి నవనాథపురం.. నేటి ఆర్మూర్

ప్రస్తుతం పసుపు పంట అత్యధికంగా పండించే ప్రాంతంగా ఉన్న ఆర్మూర్ ప్రాంతం సైతం ఘనమైన చరిత్రను కలిగి ఉంది. నవనాథపురంగా ప్రసిద్ధి చెందిన ఈ పట్టణం.. నేడు ఆర్మూర్ నామాంతరంతో స్థిరపడింది. ఆర్మూర్ పట్టణానికి దక్షిణ నైరుతి భాగంలో కొన్ని కిలోమీటర్ల మేర సిద్ధులగుట్ట విస్తరించి ఉంది. ఈ గుట్టపై నవనాథ సిద్ధులు తపస్సు చేశారు. దీంతో గుట్ట చుట్టూ ఉన్న ప్రాంతానికి నవనాథపురంగా పేరు వచ్చింది. కాలక్రమంలో నవనాథపురం నుంచి ఆర్మూర్‌గా నామాంతరం చెందింది. వందల ఏళ్ల క్రితం దేశం నలుమూలల నుంచి నవనాథులైన గోరఖ్‌నాథ్, జలంధర్‌నా, చరఫట్‌నాథ్, అపభంగనాథ్, కానీషనాథ్, మచ్చింద్రనాథ్, చౌరంగీనాథ్, రేవనాథ్, బర్తరినాథ్ తదితరులు ఇక్కడికి వచ్చారు. నల్లని రాళ్లు పేర్చినట్లున్న ఈ గుట్టపై ఒక ఇరుకైన గుహలో తమ ఇష్టదైవమైన సిద్ధేశ్వరుడిని ప్రతిష్టించి పూజలు చేశారని ప్రతీతి. వారి పేరిట గుట్టకు నవనాథ సిద్ధుల గుట్టగా పేరు వచ్చింది. దీంతో గుట్టను ఆనుకున్న గ్రామానికి నవనాథపురంగా నామకరణం చేసుకున్నారు. కాలక్రమంలో ఈ తొమ్మిది మంది సాధువుల్లో ఆరుగురు ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. మిగిలిన ముగ్గురు సాధువులు ఇక్కడే ఉండి పూజలు చేయడంతో ఆరు.. మూరు.. అంటూ కాలక్రమంలో ఆర్మూర్‌గా పేరు స్థిరపడింది. మరికొందరు చరిత్రకారులు ఆర్మూర్ అనే పదం.. ఆరావం అనే పదం నుంచి వచ్చిందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సిద్ధుల గుట్ట ఆధ్యాత్మికతకు చిరునామాగా మారింది.

## దలేవాల్ వైద్యానికి నిరాకరిస్తున్న రైతులపై సుప్రీంకోర్టు ఆగ్రహం



ఢిల్లీ: రైతులు పండించిన పంటకు మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టబద్ధహామీ కల్పించాలని గత కొన్నిరోజులుగా పంజాబ్, హర్యానా రైతులు ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని రైతు నేత జగ్జీత్ సింగ్ నవంబర్ 26 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. దీంతో దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. రైతు నేతలు దల్లేవాల్‌కు వైద్యాన్ని అందించడానికి నిరాకరిస్తున్నారు. ఈ విషయంపై తాజాగా సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలు చేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శనివారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించకుండా రైతు నేతలు అడ్డుకుంటున్నారని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో కోర్టు ఆ రైతు నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దలేవాల్ క్షేమం కోరేవారే అయితే.. ఆవిధంగా ప్రవర్తించరని సుప్రీం వ్యాఖ్యానించింది. దలేవాల్ ఆరోగ్య పరిస్థితిపై రైతు నేతలతో మాట్లాడి తక్షణమే ఆయనను ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలంటూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది.

## తీవ్రాదుల చర్యను ఖండించిన మణిపూర్ సిఎం



మణిపూర్ : శుక్రవారం మణిపూర్‌లో థమ్నపోక్పి, సనాసబి ప్రాంతాల్లో తీవ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరెన్‌సింగ్ శనివారం తీవ్రంగా ఖండించారు. 'ఇంఫాల్ తూర్పులోని సనాసబి, థమ్నాపోక్పి ప్రాంతాల్లో కుకి తీవ్రవాదులు జరిపిన కాల్పుల వల్ల పౌరులకు, భద్రతా సిబ్బందితో సహా నలుగురికి గాయాలయ్యాయి. అమాయక పౌరులపైనా దాడి చేయడం తీవ్రవాదులది పిరికిపంద చర్య. వారు పౌరులపైనే కాదు.. శాంతి, సామరస్యాలపైనా దాడి చేయడమే. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను' అని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తీవ్రవాదులు కాల్పులకు తెగబడే ప్రాంతాలకు అదనపు భద్రతా బలగాలను తరలించామని ఈ సందర్భంగా సిఎం తెలిపారు. ఇలాంటి సవాళ్ల నేపథ్యంలో శాంతి నెలకొల్పేందుకు, ఐక్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. కాగా, ఈ కాల్పుల్లో గాయాలైన వారికి వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఇలాంటి సవాళ్లను ఎదుర్కొనే సమయంలో.. కేంద్ర బలగాలు, పోలీసుల మధ్య సరైన అవగాహన, సమన్వయం ఉండాలని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కాంగ్‌పోక్పి జిల్లా చుట్టుపక్కల కొండల నుండి ఇంఫాల్ తూర్పు జిల్లాలోని థమ్నాపోక్పివైపు తీవ్రవాదులు జరిపిన కాల్పులో ఒక వృద్ధురాలు గాయపడ్డారు. ఆమెను చికిత్స కోసం యైంగాంగ్‌పోక్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. ఇక శుక్రవారం తెల్లవారుజామున సనాసాబిలో జరిపిన కాల్పుల్లో భద్రతా సిబ్బంది సహా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. థమ్నాపోక్పి గ్రామంలో జరిపిన ఈ కాల్పుల్లో ఎల్ కబిచంద్ర అనే ఓ ప్రయివేటు టీవీ ఛానెల్‌కు చెందిన వీడియో జర్నలిస్టు కూడా గాయపడ్డారు. కబిచంద్రకి ఎడమ తొడపై బుల్లెట్ గాయాలయ్యాయి. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు.

## తెలుగు భాషను కాపాడుకుందాం : ఎన్.వి.రమణ



విజయవాడలోని కె.బి.ఎన్. కళాశాలలో ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలకు దేశవిదేశాల నుంచి 1,500 మందికి పైగా రచయితలు, కవులు, భాషాభిమానులు హాజరయ్యారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.ఎన్. కళాశాల సంయుక్తంగా ఈ మహాసభలను నిర్వహించాయి. ఈ మహాసభలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ మాట్లడారు. తెలుగు భాష వినసొంపైనదని, సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగల అద్భుతమైన భాషగా తెలుగు భాషను ఆయన కొనియాడారు. తెలుగు భాషను వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర సంస్కృతులు అధికంగా ప్రభావితం చేయడాన్ని అంగీకరించకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభ సందర్భంగా తెలుగు భాషను కాపాడుకుందాం.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచానికి చాటి చెప్పుదామని ఆయన అన్నారు.

## పాఠశాలలకు 15 రోజులు శీతాకాలం సెలవులు



హర్యానా : ఉత్తరాది రాష్ట్రమైన హర్యానాని చలి వణికిస్తోంది. అక్కడ రోజురోజుకీ పెరుగుతున్న చలి తీవ్రత వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారు. చిన్నారులు స్కూల్‌కి వెళ్లడానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆ రాష్ట్ర విద్యాశాఖ 15 రోజులపాటు పాఠశాలలకు సెలవుల్ని ప్రకటించింది. హర్యానాలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు జనవరి 1 నుంచి 15 వరకు శీతాకాలం సెలవులిస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ షైనీ ఎక్స్ వేదికగా ప్రకటించారు. అయితే సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ బోర్డు నిబంధనల ప్రకారం.. 10-12వ తరగతి విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల కోసం పాఠశాలకు హాజరుకావలసి ఉంది.

## ఢిల్లీలో వందేళ్లనాటి వర్షపాతం రికార్డు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీని ఒకవైపు చలి వణికించడమే కాదు.. మరోవైపు వర్షాలు ముంచెత్తుతున్నాయి. గడచిన 24 గంటల్లో కుండపోత వర్షాలతో ఢిల్లీలో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదైంది. శుక్రవారం ఒక్కరోజే.. 101 ఏళ్ల క్రితంనాటి వర్షపాతం నమోదైందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఢిల్లీలో 1923వ సంవత్సరంలో డిసెంబర్ 3న అత్యధికంగా 75.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దాదాపు వందేళ్ల తర్వాత 2024లో ఇదే అత్యధిక వర్షపాతం నమోదైందని ఐఎండి తెలిపింది. నెలవారీ వర్షపాత రికార్డుగా చూస్తే 1901 నుంచి ఇది ఐదవ వర్షపాత రికార్డుగా ఉంది. ఈ సందర్భంగా 'ఢిల్లీలో సఫ్దర్‌గంజ్‌లో గడచిన 24 గంటల్లో 1901 నుంచి ఈ వందేళ్లలో ఇదే రెండవ అత్యదిక వర్షపాతం' అని ఐఎండి అధికారులు వెల్లడించారు.

# దేశం మరువలేని దార్శనికుడు



చరిత్ర సృష్టించటం, దాన్ని తిరగరాయటం, వినూత్న ఒరవడికి శ్రీకారం చుట్టడం అందరివల్లా కాదు. ప్రపంచాన కోట్లమందిలో ఒక్కరికి కూడా ఆ అవకాశం అంత సులభంగా దక్కదు. కొన్ని తరాలకు ఒకరైనా అలాంటివారు ఉద్భవిస్తారంటే నమ్మలేం. అలాంటి అరుదైన విశిష్ట వ్యక్తుల్లో గురువారం రాత్రి కన్నుమూసిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరు. పేదింట పదిమంది సంతానంలో ఒకరిగా, కిరోసిన్ లాంతరు దగ్గర చదువుకున్న మన్మోహన్ జీవితంలో అధిరోహించిన శిఖరాలు ఉన్నతమైనవి. 1991లో నాటి ప్రధాని పీవీ నరసింహారావు ఆయనను ఆర్థికమంత్రిగా ప్రకటించినప్పుడు అందరూ విస్తుపోయారు. ఆయనే నమ్మలేదు. అప్పటికే ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనా మిక్స్‌లో అధ్యాపకుడిగా పనిచేశారు. జెనీవా కేంద్రంగా పనిచేసే స్వతంత్ర ఆర్థిక మేధావుల బృందం సౌత్ కమిషన్‌కు సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా ఉన్నారు. యూజీసీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. రాజకీయాల్లో మనుగడ సాగించటానికి అవసరమైన వాగ్ధాటి, సులభంగా చొచ్చుకుపోయే తత్వంలేని ఒక విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు దేశానికి ఆర్థికమంత్రేమిటని ఆశ్చర్యపోయారు. కానీ అందరూ అనుకున్నట్టు ఆయన సాధారణ వ్యక్తి కాదని త్వరలోనే అర్థమైంది. దేశాన్ని ప్రగతి పట్టాలెక్కించి శరవేగంతో పరుగులెత్తించగల నూతన ఆర్థిక విధానాలను సృజించటంలో అసాధారణ ప్రజ్ఞాపాటవాలు గలవాడని సర్వులూ గ్రహించారు. కేంద్ర ఆర్థికమంత్రిగా 1991లో ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ స్వతంత్ర భారతంలో ఎన్నడూ ఎరుగనిది. ఫేబియన్ సోషలిజం భావనల ఆధారంగా నెహ్రూ విరచించిన సామ్యవాద ఆర్థిక విధానాల నుంచి లేశమాత్రం వైదొలగినా దేశం అధోగతి పాలవుతుందని అప్పట్లో కాంగ్రెస్ విశ్వసించేది. మరోపక్క రకరకాల నియంత్రణలతో 'లైసెన్స్ రాజ్'గా అపకీర్తి పాలైంది మన వ్యవస్థ. ఎన్నో ఆర్థిక క్లేశాలతో, మరెన్నో ఒడుదొడుకులతో ఉన్న ఆ వ్యవస్థకు తన వినూత్న బడ్జెట్‌తో సంపూర్ణ జవసత్వాలిచ్చినవారు మన్మోహన్. అన్యుల కీర్తిని అపహరించటానికి ససేమిరా ఇష్టపడని పీవీ... ఆర్థిక సంస్కరణల కర్త, కర్మ, క్రియ కూడా ఆయనేనని చాటారు. అందువల్లే సారథిగా పీవీయే ఉన్నా సంస్కరణల ఆద్యుడిగా మన్మోహన్‌నే గుర్తిస్తారు. ఆయన విధానాల పర్యవసానంగా అంతవరకూ నిలువెల్లా ఆవరించిన నిర్ణయ రాహిత్యత కనుమరుగైంది. ఒక్కుమ్మడిగా ప్రైవేటు పెట్టుబడి రెక్కలు విప్పుకుంది. లాభార్జన మాత్రమే ధ్యేయంగా భావించే విదేశీ పెట్టుబడులు వెల్లు వెత్తాయి. పబ్లిక్ రంగ సంస్థలు సైతం పోటీలో దీటుగా నిలిస్తే తప్ప మనుగడ లేదని గ్రహించాయి. 'చరిత్ర అయినా నన్ను దయతో గుర్తుపెట్టుకుంటుందని ఆశిస్తాను' అని ఒక సందర్భంలో అన్నారాయన. తనపై వచ్చిపడుతున్న విమర్శల జడికి ఆ హృదయం ఎంతగా తల్లడిల్లిందో చెప్పే మాట అది. నిజం... ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టినప్పుడైనా, పార్టీలోనూ వెలుపలా వచ్చిన అవాంతరాలను అధిగమించి దృఢంగా అమలు చేసినప్పుడైనా ఆయనకు శాపనార్థాలు ఎదుర య్యాయి. సొంత పార్టీలోనే వ్యతిరేకులు తయారయ్యారు. తొలినాళ్లలోనే ఏదోరకంగా పక్కకు తప్పించాలన్న ప్రయత్నాలూ జరిగాయి. మన రహస్యాలను ఐఎంఎఫ్‌కు చేరేస్తున్నారనీ, ఆ సంస్థ కనుసన్నల్లో విధానాలు రూపొందిస్తున్నారనీ ఎలాంటి ఆధారాలూ లేకుండానే కొందరు వండి వార్చారు. పార్లమెంటులో అలజడి ఖాయమనుకున్నారు. కానీ అప్పటికే మన్మోహన్ నిజాయితీ, నైతిక నిష్ఠ, నిష్కాపట్యత, సచ్ఛీలత అందరికీ అర్థమయ్యాయి గనుక అవన్నీ దూదిపింజే ల్లా తేలిపోయాయి. వాటిని విపక్షం సభలో ప్రస్తావించినా పెద్దగా పట్టుబట్టలేదు. ఆ తర్వాత పీవీ సహచర మంత్రుల్లో కనీసం 20 మందిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా మన్మోహన్‌ను వేలెత్తిచూపే సాహసం ఎవరూ చేయలేదు. ఆ సుగుణాలే మన్మోహన్‌ను అనంతర కాలంలో ప్రధానిగా ఎంచుకునేందుకు దోహదపడ్డాయి. దేన్నయినా సాధించటంలో ఆయన పట్టుదల ఎంత టిదో చెప్పటానికి అమెరికాతో కుదిరిన అణు ఒప్పందమే ఉదాహరణ. మద్దతునిస్తున్న వామ పక్షాలూ, ఇతర పార్టీలూ ససేమిరా కాదన్నా ఆ ప్రతిపాదనను పార్లమెంటు ముందుంచి ఆమోదింపజేసుకున్న సాహసి ఆయన. మన్మోహన్ అత్యున్నత స్థాయి ఆర్థిక నిపుణుడు కావొచ్చు... ఆ రంగంలో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారం విప్పిచెప్పిన అనేకానేక విశ్లేషణాత్మక గ్రంథాల రచయిత కావొచ్చు. కానీసిద్ధాంత రాద్ధాంతాల్లో కూరుకుపోకుండా కళ్లెదుటి వాస్తవాలను ఆచరణీయ దృక్పథంతో పరిశీలించి సరిగా స్పందించగల విశాల దృక్పథం ఉన్న నాయకుడు. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో ఉచిత విద్యుత్ ప్రతిపాదన చేసినప్పుడు మొదట్లో దాన్ని ఇష్టపడకున్నా సాగు సంక్షోభాన్ని అధిగమించటానికి అది తోడ్పడిన తీరు గుర్తించాక మన్మోహన్ దాన్ని స్వాగతించిన తీరు మరువలేనిది. ప్రజాజీవన రంగంలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం, విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించే విద్యాహక్కు చట్టం, రెక్కాడితేగానీ డొక్కాడని బడుగుజీవులకు కరువురోజుల్లో పని కల్పన కోసం ఉపాధి హామీ చట్టం వంటివి తీసుకొచ్చి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినా ఏనాడూ ఆయన కీర్తిప్రతిష్ఠలను ఆశించలేదు. తన విధానాలతో దేశాన్ని వైభవోజ్జ్వల శకానికి తీసుకెళ్లినా చివరివరకూ నిగర్వి్గా, వినమ్రుడిగా జీవించిన దార్శనికుడు మన్మోహన్‌ను ఈ దేశం ఎన్నటికీ మరిచిపోదు. ఆ అసాధారణ, అపురూప విజ్ఞాన ఖనికి 'సాక్షి' నివాళులర్పిస్తోంది.

# చితికిపోతున్న సంఘటిత రంగం



నరేంద్ర మోడీ పాలనలో సంఘటిత రంగంలోనూ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. 2014-2024 మధ్యకాలంలో అంటే తొలి పది సంవత్సరాల మోడీ హయాంలో సంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులవి కాంట్రాక్ట్ బతుకులయ్యాయి. ప్రయివేటీకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. వేతనాలు పెరగడం మాట అటుంచి తగ్గిపోయాయి. యూపీఏ ప్రభుత్వ చివరి సంవత్సరం (2014)లో భారతీయుల్లో అత్యంత సంపన్నులైన ఒక శాతం మంది చేతిలో 21.4 ఆదాయం ఉంటే 2022లో అది 22.6 శాతానికి పెరిగింది. నరేంద్ర మోడీ నేతృత్వంలోని పది సంవత్సరాల ఎన్డీఏ పాలనలో వారి సంపద వాటా 30.4 శాతం నుంచి 40.1 శాతానికి పెరిగింది.

న్యూఢిల్లీ : 2014లో దేశ జనాభాలో అత్యంత సంపన్నులైన పది శాతం మంది చేతిలో 56.1 శాతం సంపద ఉంటే 2022లో అది 57.7 శాతానికి పెరిగింది. అదే కాలంలో వారి సంపద వాటా 62.6 శాతం నుంచి 65 శాతానికి పెరిగింది. మోడీ హయాంలో మిగిలిన జనాభాలో ఆదాయం, సంపద ఈ రెండింటి వాటా పడిపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోని బిలియనీర్లు, మల్టీ బిలియనీర్ల చేతిలోనే దేశ సంపద, ఆదాయం పోగుపడింది. ఇప్పుడు 2014 నుంచి సంఘటిత రంగంలోని కార్మికులు ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక స్థితిగతులను పరిశీలిస్తే

**సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన ఒప్పందాలపై భారత ప్రభుత్వం 2015 నుండీ సంతకాలు చేస్తూనే ఉంది. దేశంలోనూ, ఇతర దేశాల మధ్య ఆదాయ-సంపద అసమానతలను తగ్గించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ ఒప్పందాలను ఉద్దేశించారు. 2030 నాటికి పేదరికాన్ని తగ్గించడం, ఆకలిని పారద్రోలడం తాజా ఒప్పందాల లక్ష్యం. అయితే వీటిని సాధించాలంటే వేతనాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రతకు సంబంధించి కార్మికుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.

**నయా ఉదారవాద విధానాల ఫలితం**

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి బ్యాంక్ ఖాతాకు రూ.15 లక్షలు బదిలీ చేస్తామని 2014 ఎన్నికలకు ముందు బీజేపీ హామీ ఇచ్చింది. మోడీ పాలనలో తొలి పది సంవత్సరాల కాలంలో ప్రజల ఆదాయాలు చాలా వరకూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా స్థిరంగా ఉన్నాయి. తొలి నాలుగు సంవత్సరాలలో స్వయం ఉపాధి పొందిన వారి నెలసరి ఆదాయం రూ.12,318 నుండి రూ.12,089కి తగ్గింది. దినసరి వేతన కార్మికుల నెలసరి ఆదాయం మాత్రం రూ.6,959 నుండి రూ.7,856కు స్వల్పంగా పెరిగింది. రెగ్యులర్ ఉద్యోగి నెలసరి వేతనం 2017-18లో రూ.19,450 ఉంటే 2021-22లో రూ.19,456 ఉంది. అంటే మూడు సంవత్సరాలలో పెరిగిన సగటు జీతం కేవలం ఆరు రూపాయలు మాత్రమే. పాతిక సంవత్సరాల లోపు వయసున్న విద్యావంతుల్లో నిరుద్యోగ రేట్లు ఆందోళనకరమైన స్థాయిలో ఉన్నాయని స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదిక (ఎస్‌డబ్ల్యూఆర్) తెలిపింది. 2021-22లో నిరుద్యోగ రేటు పట్టభద్రుల్లో 42.3 శాతం, హయ్యర్ సెకండరీ చదివిన వారిలో 21.4 శాతం, సెకండరీ విద్యను అభ్యసించిన వారిలో 18.1 శాతం, ప్రాథమిక, మాధ్యమిక స్థాయి వరకూ చదివిన వారిలో 15 శాతం, అక్షరాస్యులే అయినా ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేయని వారిలో 10.6 శాతం, నిరక్షరాస్యుల్లో 13.5 శాతంగా ఉంది. ప్రభుత్వం అనుసరించిన నయా ఉదారవాద విధానాలే ఈ నిరుద్యోగానికి ప్రధాన కారణం.

**ప్రభుత్వ రంగ సంస్థల్లో**

మోడీ హయాంలో ఉపాధి రేటు 42.8 శాతం నుండి 37.4 శాతానికి పడిపోయింది. యువతలో నిరుద్యోగ రేటు 2016-17లో 29 శాతం ఉంటే 2022-23లో 45.4 శాతం ఉంది. మోడీ హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోయాయి. యూపీఏ-2 పాలనలో 2013లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో (సీపీఎస్ఈ) 17.3 లక్షలు, 2014లో 16.9 లక్షల మంది పని చేస్తే మోడీ పాలనలో ఆ సంఖ్య 2019లో 15.1 లక్షలు, 2020లో 14.7 లక్షలు, 2021లో 13.7 లక్షలకు పడిపోయింది. 2022లో 14.6 లక్షలకు పెరిగినా ఇప్పటికీ కోవిడ్‌కు ముందున్న స్థాయి కంటే తక్కువగానే ఉంది. అదే సమయంలో సీపీఎస్ఈలలో కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతోంది. 2013లో 16.8 శాతం, 2014లో 18.3 శాతంగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికులు 2020, 2021, 2022లో వరుసగా 34 శాతం, 35 శాతం, 35.6 శాతానికి పెరిగారు. ప్రభుత్వంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య తొమ్మిదేండ్లలో రెట్టింపు అయింది. సీపీఎస్ఈలలో దినసరి వేతన కార్మికుల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. ఈ ధోరణి కార్మికుల కొనుగోలు శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**విద్యా రంగంలో**

ఇక విద్యా రంగంలో పరిస్థితులను పరిశీలిస్తే మోడీ హయాంలో బోధన, బోధనేతర సిబ్బంది సంఖ్య ఎదుగూ బొదుగూ లేకుండా ఉంది. దశాబ్ద కాలంలో బోధనా సిబ్బంది సంఖ్య 2.1 శాతం, బోధనేతర సిబ్బంది సంఖ్య 2.8 శాతం మాత్రమే పెరిగింది. ఉన్నత విద్యలో ప్రయివేటీకరణ ఊపందుకుంటోంది. ప్రయివేటు కళాశాలల సంఖ్య పెరుగుతోంది. అవి విధించే ఫీజులు విద్యార్థులపై పెనుభారం మోపుతున్నాయి. బోధనా సిబ్బందికి తక్కువ జీతాలు అందిస్తూ వారి శ్రమను ప్రయివేటు యాజమాన్యాలు దోచుకుంటున్నాయి.

**పెరుగుతున్న కాంట్రాక్ట్ కార్మికులు**

2014 నుంచి ప్రభుత్వ రంగంలో ఉద్యోగాల పరిస్థితి దారుణంగా ఉంది. ఇది ప్రయివేటు రంగంలో ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపింది. వ్యవస్థీకృత ఉత్పత్తి రంగంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతోంది. 2013లో 104.4 లక్షలుగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య 2023 నాటికి 136.1 లక్షలకు చేరింది. అయినప్పటికీ వారి ఉపాధి పరిస్థితులలో ఎలాంటి మెరుగుదల కన్పించడం లేదు. ఉత్పత్తి రంగంలో 2013లో కాంట్రాక్ట్ కార్మికుల వాటా 6.6 శాతం ఉంటే 2013 నాటికి 33.6 శాతానికి, 2022 నాటికి 40.2 శాతానికి పెరిగింది.

# దా'రుణ' యాప్‌లకు కేంద్రం చెక్

రుణాలు ఇచ్చే యాప్‌ల దారుణాలకు దేశంలో ఎందరో బలవుతున్నారు. ప్లేస్టోర్, యాప్ స్టోర్‌ల జాబితాలో చేరిన రుణయాప్‌ల్లో చట్టబద్ధమైన రుణయాప్‌లతో పాటు మోసాల యాప్‌లు కూడా చేరడంతో వీటి సంగతి తెలియక ఎందరో వీటిని నమ్మి రుణాలు పొందుతున్నారు. ఈ విధంగా రుణయాప్‌లను వినియోగించుకుంటున్నవారు ఆసియా పసిఫిక్ ప్రాంతంలోకెల్లా భారత్‌లోనే అత్యధికంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ యాప్‌ల నుంచి అప్పు తీసుకునే వ్యక్తి తాము పెట్టే గడువు లోగా అసలు, వడ్డీలు సహా చెల్లించకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించడం వంటి సమంజసమైన పద్ధతులను ఈ మోసాల యాప్‌లు పాటించవు. వాటి యజమానులెవరో, ఎక్కడ ఉంటారో కూడా తెలీదు. ఈ రుణయాప్ సంస్థలు స్థానికంగా ఉన్న తమ ఏజెంట్ల ద్వారా బ్లాక్‌మెయిల్ చేయించి రుణాలు వసూలు చేసుకునే కర్కశమైన విధానాన్ని పాటిస్తున్నాయి. రుణగ్రహీతల సెల్‌ఫోన్లలోని నంబర్లు ఉన్న వారందరికీ రుణగ్రహీత అప్పు ఎగ్గొట్టాడని ప్రచారం చేస్తుండటం, దీంతో రుణగ్రహీత తన పరువు పోయిందన్న వేదనతో కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతుండటం వంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో ఈ దారుణాలు విపరీతంగా సాగుతున్నాయి. 2024 ఫిబ్రవరిలో 20 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి ఆన్‌లైన్ యాప్ నుంచి రుణం తీసుకుని చెల్లించలేక చివరకు హైదరాబాద్‌లోని తన ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడు. అతను చేసిన రుణానికి సంబంధించి తల్లిదండ్రులు రూ. 3 లక్షలు చెల్లించినప్పటికీ యాప్ ఏజెంట్లు అతని పరువు తీసే విధంగా వేధించి, హింసించడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని కిస్మత్‌పూర్‌కు చెందిన 29 ఏళ్ల సునీల్, మెదక్ జిల్లా నర్సాపూర్ వాసి శ్రవణ్ యాదవ్, సిద్దిపేటకు చెందిన మౌనిక రుణయాప్‌ల విషవలయంలో చిక్కుకుని ఆత్మహత్యలు చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 28 ఏళ్ల యువకుడు యాప్ లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులకే బలైపోయాడు. 2020లో లెండింగ్ యాప్ ఉద్యోగుల వేధింపులు వల్లనే తెలంగాణలో ముగ్గురు ఆత్మహత్యలు చేసుకున్నారు. గత మేలో విజయవాడకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ఎం. వంశీకృష్ణ (22) రుణయాప్ ఏజెంట్ల వేధింపులు భరించలేక కృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటి ప్రాణాంతక దారుణాలపై ఎక్కువగా ఫిర్యాదులు రావడంతో వీటికి అడ్డుకట్ట వేయడానికి కేంద్రం సిద్ధమైంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రుణయాప్‌లపై ఎప్పటికప్పుడు నిఘా నిర్వహించడానికి, ఈ అనియంత్రిత రుణాలకు (అన్‌రెగ్యులేటెడ్ లోన్లు) చెక్ పెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లును రూపొందించింది. ఈ బిల్లులోని నిబంధనలను అతిక్రమిస్తే భారీ పెనాల్టీతోపాటు 10 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది.

ప్రజా ప్రయోజనాలను రక్షించేందుకు, ఇష్టారీతి రుణ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు అవలంబించాల్సిన విధివిధానాలపై 2021 నవంబర్ నెలలోనే ఆర్‌బిఐ.. 'వర్కింగ్ గ్రూప్ ఆన్ డిజిటల్ లెండింగ్' సమర్పించింది. దీని ప్రకారం తాజా ముసాయిదా బిల్లులోని ప్రతిపాదనలు పొందుపరిచారు. ఈ ప్రతిపాదనల ప్రకారం.. రిజర్వ్‌బ్యాంకు లేదా ఇతర నియంత్రణ సంస్థల అనుమతి లేకుండా లోన్లు ఇచ్చే వ్యక్తులు లేదా సంస్థలపై నిషేధం విధించాలి. రుణాన్ని డిజిటల్ లేదా ఏ రూపంలో అందిస్తున్నా చట్టాల పరిధి లోకి రాని పక్షంలో ఈ చట్టం ఉల్లంఘన కిందికి వస్తుంది. నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కనీసం రెండేళ్ళు, ఆపై ఏడేళ్ల వరకు, పెనాల్టీ రూ. 2 లక్షల నుంచి గరిష్ఠంగా రూ. కోటి వరకు ఉంటుంది. చట్టవ్యతిరేక పద్ధతుల్లో రుణగ్రహీతలను వేధించేవారికి లేదా రికవరీ చేసేవారికి కనీసం మూడేళ్ల నుంచి పదేళ్ల పాటు జైలుశిక్ష సహా జరిమానా ఉంటుంది. ఇంకా ఎవరైనా రుణస్వీకర్త ఆస్తులు వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్నట్లయితే లేదా ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే స్థాయిలో ఎక్కువ మొత్తం ఉన్నా కూడా అప్పుడు దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయొచ్చు. తగిన వివరాలు లేని చాలా రుణయాప్స్ ద్వారా, పెద్ద సంఖ్యలో జనం మోసపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 2022 సెప్టెంబర్ నుంచి 2023 ఆగస్టు మధ్య కాలంలో దాదాపు 2200 కంటే ఎక్కువగా ఉన్న మోసపూరిత లోన్ యాప్స్‌ను గూగుల్ తన ప్లే స్టోర్ నుంచి కూడా తొలగించింది. దీనికి ముందు ప్రభుత్వం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాలు, సోషల్ మీడియా కంపెనీలను అటువంటి ఆర్థిక సేవల ప్రకటనలను మానుకోవాలని కోరుతూ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ క్రమంలోనే ఇప్పుడు తాజా ప్రతిపాదనలతో కేంద్రం కొత్త బిల్లుతో ముందుకు వచ్చింది. బ్యానింగ్ ఆఫ్ అన్‌రెగ్యులేటెడ్ లెండింగ్ యాక్టివిటీస్ (బియుఎల్ఎబులా) పేరుతో రూపొందించిన ఈ ముసాయిదా బిల్లుపై 2025 ఫిబ్రవరి 13 నాటికి సూచనలు, అభిప్రాయాలు తెలియజేయాలని ప్రజలను ప్రభుత్వం కోరింది. ఇందులో ఆర్‌బిఐ చట్టం, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, ఎస్‌బిఐ, ఎల్ఐసి, ఎన్‌హెచ్‌బి, ఆర్ఆర్‌బి, మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీలు, చిట్‌ఫండ్‌లు, స్టేట్ మనీలెండర్స్‌తో సహా రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ ప్రకారం రుణకార్యకలాపాలను నియంత్రించే 20 చట్టాలను ముసాయిదా బిల్లులో పొందుపరచడమైంది. చట్టాల పరిధిలో ఉన్న ఏదైనా నియంత్రిత రుణ కార్యకలాపాలను మినహాయించడానికి నియంత్రణాధికారులతో సంప్రదించి మొదటి షెడ్యూల్‌ను సవరించడానికి కేంద్రానికి అధికారం ఇవ్వాలని ఈ బిల్లు కోరుతోంది.